# కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు


**బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్**



ప్రభాతవార్త, సూర్యాపేట: సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీకగా తెలంగాణలో బతుకమ్మ పండుగ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిథిగా సతీమణితో కలిసి జిల్లా కలెక్టర్ గౌరమ్మకి పూజలు నిర్వహించి, బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు.

2లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 10, అక్టోబర్ 2024 | 16 పేజీలు




2లో..

# సమీకృత గురుకులాలకు ఏర్పాట్లు సిద్ధం

- నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో స్థల సేకరణ
- ఒకే చోట నాలుగు గురుకులాలు
- అన్ని హంగులతో నిర్మాణం
- 11న శంకుస్థాపన చేయనున్న రాష్ట్ర మంత్రులు
- ఏర్పాట్లు సిద్ధం చేస్తున్న అధికారులు

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు అభివృద్ధి దిశలో పేద విద్యార్థుల సంక్షేమానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దబడ్డాయి. ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. పోటీపడి ప్రవేశ పరీక్షలు రాస్తూ ప్రతిభను చాటుకుని సీట్లు సాధిస్తున్నారు. అన్ని సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించడమే విద్యార్థుల ఆరోగ్య విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించడంతో గురుకులాల్లో చేరే వారి సంఖ్య పెరుగుతుంది.

# అనుమల తహసీల్దార్ జయశ్రీ అరెస్టు

- 14రోజుల రిమాండ్ విధించిన హుజూర్‌నగర్ కోర్టు
- హుజూర్‌నగర్ తహసీల్దార్‌గా ఉన్న సమయంలో రైతుబంధు కుంభకోణం
- రైతుబంధు నిధులు 14లక్షలు స్వాహా
- ఇప్పటికే ధరణి ఆపరేటర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన పోలీసులు
- 36.23 ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టాలుగా మార్చిన వైనం
- రెవెన్యూ శాఖలో సంచలనం సృష్టించిన కేసు

హుజూర్‌నగర్ (గరిడేపల్లి) అక్టోబర్ 9 ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా అనుమల తహసీల్దార్‌గా పనిచేస్తున్న వజ్రాల జయశ్రీని హుజూర్‌నగర్‌లో జరిగిన రైతుబంధు కుంభకోణం కేసులో బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. తహసీల్దార్ అరెస్టు రెవిన్యూ శాఖలో సంచలనం సృష్టించింది. ఈకేసులో ఇప్పటికే ధరణి ఆపరేటర్‌గా పనిచేసిన జగదీశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

2లో..



# ఆగని విధ్వంసం ఆపని యంత్రాంగం

16లో..

- అడ్రస్సు లేని టాస్క్‌ఫోర్స్
- అడ్డు, అదుపు లేని మైనింగ్ దోపిడి
- అనుమానాలకు తావిస్తున్న అధికార యంత్రాంగంపై పనితీరు



భువనగిరి, ప్రభాతవార్త : జిల్లాలో తవ్విన కొద్ది మైనింగ్ శాఖలో అవకతవకలు వెలుగులోకి వస్తునే ఉన్నాయి. అనుమతి పొందిన మేరకు కాకుండా అడ్డగోలుగా ఇతర ప్రాంతాలను ఆక్రమించుకుని ప్రభుత్వానికి రాయల్టీని ఎగకొడుతూ కోట్లాది రూపాయల ఖనిజ సంపదను తరలిస్తున్న అక్రమ క్వారీలపై కొరడా ఝులిపించాలంటూ జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు.

# రైతుల శాపం వల్లే బీఆర్ఎస్ ఓటమి

2లో...



- నా పాపం కేసీఆర్‌కు తగిలింది
- ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, అక్టోబర్ 09, ప్రభాతవార్త : రైతుల శాపం వల్లే బీఆర్ఎస్ ఓటమి పాలైనదని నా పాపం కేసీఆర్‌కు తగిలిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

# అనుమల తహసిల్దార్ జయశ్రీ అరెస్టు

మొదటి పేజి తరువాయి...



ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసిల్దార్ జయశ్రీని అరెస్టు చేసి కోర్టులో హుజుర్‌నగర్ కోర్టులో హాజరుపర్చగా హుజుర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ 14రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు హుజుర్‌నగర్ సబ్‌జైలుకు తరలించారు. వివరాల్లోకి వెళితే గతంలో హుజుర్‌నగర్ తహసిల్దార్‌గా పనిచేసిన సమయంలో హుజుర్‌నగర్, బూరుగడ్డ రెవిన్యూ పరిధిలో 36.23 ఎకరాలకు ధరణీ ద్వారా ఆపరేటర్ జగదీశ్ బంధువుల పేరుతో పట్టాలు ఇచ్చి తద్వారా రైతుబంధు పథకం కింద 14లక్షల63వేల రూపాయలను స్వాహ్ చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. హుజుర్‌నగర్ ధరణీ ఆపరేటర్‌గా పనిచేసిన జగదీశ్ మేళ్లచెర్వుకు బదిలీపై వెళ్లారు. అక్కడ కూడా ప్రభుత్వ భూమిని ఇతరుల పేరుమీద పట్టాగా మార్చేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుబడ్డాడు. దీంతో తీగ లాగితే డొంకంతా కదిలినట్లుగా హుజుర్‌నగర్‌లో జరిగిన విషయం బయల్పడినట్లు తెలిసింది. హుజుర్‌నగర్ రెవిన్యూ పరిధిలోని బూరుగడ్డలో ఉన్న ప్రభుత్వ భూమిని జగదీశ్ తన కుటుంబ సభ్యుల పేరుతో పట్టాలు చేసి పాస్‌పుస్తకాలు పొందారు. ఈపాస్ పుస్తకాలను ఆధారంగా చేసుకుని రైతుబంధు నిధులు గత నాలుగు సంవత్సరాలుగా 14లక్షల63వేల రూపాయలు స్వాహ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈకేసులో అప్పుడు హుజుర్‌నగర్‌లో పనిచేస్తున్న తహసిల్దార్ జయశ్రీపై కూడా కేసు నమోదు చేశారు. దీంతో పోలీసులు తహసిల్దార్ జయశ్రీని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ సంఘటన రెవిన్యూ శాఖలో సంచలనం సృష్టించింది. ఈకుంభకోణంలో ధరణీ ఆపరేటర్, తహిసిల్దార్ కలిసి రైతుబంధు నిధులను స్వాహ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తటంతో హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని రెవిన్యూశాఖలో ఈసంఘటన కలకలం సృష్టించింది. ప్రస్తుతం అరెస్టయిన జయశ్రీ నల్లగొండ జిల్లా అనుమల మండల తహసిల్దార్‌గా పనిచేస్తుంది. గతంలో గరిడేపల్లి మండల తహసిల్దార్‌గా కూడా పనిచేసి హుజుర్‌నగర్‌కు బదిలీ అయ్యింది. అక్కడ నుంచి అనుమలకు బదిలీపై వెళ్లగా హుజుర్‌నగర్‌లో జరిగిన రైతుబంధు కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటు అరెస్టు అయ్యింది.

# రైతుల శాపం వల్లే బీఆర్ఎస్ ఓటమి





మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గత సీజన్లో సైతం దాన్యంకొన్న 3 రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా 3 రోజుల్లోనే వారి బ్యాంకు అకౌంట్లో దాన్యం అమ్మిన డబ్బులు జమ చేస్తామని తెలిపారు. వానాకలం ధాన్యానికి సంబంధించి రైతులకు ఏవైనా ఇబ్బందులు ఏర్పడిన లేదా చెల్లింపులు ఆలస్యమైన జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ సైతం ఇస్తుందని గ్రేడ్ ఏ దాన్యానికి క్వింటాలుకు 2320/- రూపాయల మద్దతు ధర, సాధారణ రకానికి 2320/- రూపాయలు ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించిందని రాష్ట్రంలో 53% సన్నాలు పండుతున్నాయని, ధనవంతులతో పాటు, పేదలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో వచ్చే జనవరి నుండి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినందున సన్నాలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినందున సన్నాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మిల్లర్లు సన్న బియ్యంతో పాటు దొడ్డురకానికిసైతం ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా దొడ్డు ధాన్యాన్ని తీసుకోవాలని అన్నారు. తెలంగాణలో సన్న ధాన్యానికి 500/- రూపాయల బోనస్ ప్రకటించినందున పక్క రాష్ట్రం నుండి ధాన్యం రాకుండా అధికారులు ముందు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, ఒకేసారి రాష్ట్రంలోని 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణాలు రుణమాఫీ చేయడం జరిగిందని రెండు లక్షల కన్నా ఎక్కువ ఉన్న వారి రుణమాఫీ చేయడం జరిగిందని రెండు లక్షల కన్నా ఎక్కువ ఉన్న వారి రుణాలను వారం పదిరోజుల్లో రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతోపాటు పేదలకు 5 లక్షల రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్ ఇస్తున్నామని తెలిపారు. ఎస్ఎల్‌బిసి ఇంజన్ పాడైతే అమెరికా నుండి దానికి సంబంధించిన విడిభాగాన్ని తెప్పించడం జరిగిందని, డిసెంబర్లో పనులు మొదలు పెట్టి రెండేళ్లలో సొరంగం పనులు పూర్తి చేస్తామన్నారు. అన్ని కులాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని 200 కోట్లు రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లను కట్టిస్తున్నామని, మొదటి విడతన 20 నియోజకవర్గాలలో ఈ నెల 11న పనులు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా జిల్లాలోని అన్ని చెరువులకు సాగునీటి అదించడంలో భాగంగా 12 మిషన్లను ఏర్పాటు చేసి తన సొంత నిధులు 80 లక్షల ఖర్చుతో డిస్ట్రిబ్యూటరీలలో పూడికతీత, చెట్ల తొలగింపును చేపట్టడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లో 70,000 ఉద్యోగాలు ఇచ్చామని, బుధవారం 11,000 మంది డిఎస్సీ ద్వారా ఎంపికైన టీచర్లకు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. బ్రాహ్మణ వెల్లేముల ద్వారా డిసెంబర్లో చెరువులు నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు 25 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని యంత్రాంగం 15 రోజులు కష్టపడి పనిచేసి దాన్యాన్ని కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని చెప్పారు. అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వాన కాలంలో జిల్లాలో 7 లక్షల 50,000 మెట్రిక్ టన్నుల దాన్యం రానుందని అంచనా వేసినట్టు తెలిపారు. ఇందుకు గాను 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రైతులు నాణ్యత ప్రమాణాలకు తగ్గకుండా ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ 17% మించకుండా చూడాలనాన్నరు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా నియంత్రించడంలో భాగంగా వాడపల్లి, నాగార్జునసాగర్‌లో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశామని, సన్న ధాన్యం, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వెంటనే పొందేందుకు కొనుగోలు కేంద్రం వద్దనే పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో అధ్యక్షులు నాగరత్నంరాజు అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి నల్గొండ మాజీ జెడ్పిటీసిలు రామిరెడ్డి, లక్ష్మయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు

మొదటి పేజి తరువాయి...

బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిథిగా సతీమణితో కలిసి జిల్లా కలెక్టర్ గౌరమ్మకి పూజలు నిర్వహించి, బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, సిబ్బందికి ముందుగా బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా ప్రజలు, సిబ్బంది ఎప్పుడు ఆడుతూ, పాడుతూ సంతోషంగా ఉండాలన్నారు. బతుకమ్మ పండుగ మహిళలకి ప్రత్యేకమని ప్రకృతిలో లభించే పూలను సేకరించి అందంగా బతుకమ్మ పేర్చి పూజిస్తారని, చిన్న పెద్దలందరు తొమ్మిది రోజులుపాటు పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆడుకుంటారన్నారు. అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ నేడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని సిబ్బందితో బతుకమ్మ ఆడటం చాలా సంతోషంగా ఉందని అదనపు కలెక్టర్ అన్నారు. తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులుపాడే పాటలకి మహిళా సిబ్బంది బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటేలాగా ఆడినారు. పవర్ గ్రిడ్ సియండి అరుణ్ కుమార్, డిఆర్‌డిఓ పిడి వివి అప్పారావు, డిడబ్ల్యూఓ నర్సింహారావు, డిటిడిఓ శంకర్, డిఎస్‌సి వెల్ఫేర్ అధికారి లత, బిసి వెల్ఫేర్ అధికారి అనసూర్య, డిసిఓ పద్మ, పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి, సూరిండెంట్ పద్మారావు, టియన్‌జిఓ కార్యదర్శి శ్యామ్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత గురుకులాలకు
# ఏర్పాట్లు సిద్ధం

మొదటి పేజి తరువాయి...

ఏ తల్లి తండ్రిని కదిలించిన తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించాలని ఆసక్తి చూపుతున్నారు. సీట్ల కోసం ఎగబడుతున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా గురుకులాలు తయారయ్యాయి. దీంతో ప్రభుత్వం కూడా గురుకుల విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుంది. ప్రతి సంవత్సరం కొత్తగా గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. 1984-85 విద్యా సంవత్సరంలో మొదటిసారిగా రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ప్రారంభించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పేద విద్యార్థుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని గురుకులాలను ప్రారంభించగానేడు గురుకులాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి. విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను ప్రభుత్వము కల్పిస్తుంది. గత ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలను మంజూరు చేసి ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టి గురుకుల పాఠశాలలను ప్రారంభించగా ఆయా కులాలకు చెందిన పేద విద్యార్థులు గురుకుల విద్యను చదువుకునే అవకాశం కలిగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వము మరో అడుగు ముందుకు వేసి గురుకుల విద్యకు మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా చర్యలు చేపట్టింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్దం చేసింది. ఈనెల 11న నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. స్థల సేకరణ పూర్తి చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చాలా చోట్ల గురుకులాలకు స్వంత భవనాలు లేక అత్య భవనాల్లో పాఠశాలలను నిర్వహిస్తున్నారు. ప్రతినెలా లక్షల్లో అద్దె చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేసి విద్యార్థులందరికి పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గురుకులాలను ఒకే చోట నిర్మించే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతుంది. ప్రతినియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రారంభించేందుకు ప్రభుత్వము ప్రణాళిక రూపొందించిందది. ఆ తర్వాత మండలానికి ఒక యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో ముందుగా పైలట్ ప్రాజెక్టు కింద 19 చోట్ల గురుకులాలను నిర్మించేందుకు ప్రభుత్వము కార్యాచరణ రూపొందించిందది. ఈ నెల 11న ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు చోట్ల సమీకృత గురుకులాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, హుజూర్‌నగర్, నియోజకవర్గాలలో ఈ గురుకులాల నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. వచ్చే దసరా నాటికి నిర్మాణ పనులను పూర్తి గావించి భవనాలను ప్రారంభించనున్నారు. ఒక్కొక్క గురుకులాన్ని నిర్మించేందుకు 20 నుండి 25 ఎకరాల స్థలాన్ని ఎంచుకున్నారు. నల్లగొండలో నిర్మించే యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల భవన శంకుస్థాపనకు స్థల సేకరణ పూర్తి చేశారు. సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గురుకుల పాఠశాలను ప్రారంభించేందుకు నిర్మాణ పనుల నిమిత్తం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి శివారులో సుమారు 20 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. అదేవిధంగా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండలం సీతారాంపురం సమీపంలో 20 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. ముందుగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సమీకృత గురుకుల పాఠశాలను ప్రారంబించేందుకు ప్రభుత్వము ఆసక్తితో ఉందది. తిరుమలగిరి మండలం తొండ రైతు వేదిక వద్ద 24 ఎకరాలు స్థలాన్ని గుర్తించారు. తొండ రైతు వేదిక సమీపంలో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన ఈ నెల 11న చేయనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకే ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలను నిర్వహించనున్నారు. నాలుగు బ్లాక్‌లు ఒకే చోట నిర్మిస్తారు. ఐదవ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు విద్యను అభ్యసించే అవకాశం ఈ గురుకులాల్లో ఉంటుంది. ఒక్కొక్క పాఠశాలలో 640 మంది విద్యార్థులు విద్యను అభ్యసించనున్నారు. దీంతో మరి ఎంతో మంది పేద విద్యార్థులకు గురుకుల విద్యను చదువుకునే అవకాశం కలుగుతుంది. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంతోపాటు ఉపాధ్యాయులకు క్వార్టర్స్ నిర్మించనున్నారు. సోలార్ సిస్టం అందుబాటులో ఉంచుతారు. తరగతి గదులతో పాటు కంప్యూటర్ లైబ్రరీ, క్రీడలను, ఆడిటోరియం, వసతి గృహం, డైనింగ్ హాల్, వైద్యశాల, వివిధ క్రీడలకు సంబంధించి కోర్టుల ఏర్పాటు చేస్తారు. సైన్స్ విద్యార్థులకు ప్రయోగశాలలను నిర్మిస్తారు. అన్ని రకాల రంగులతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు నిర్మాణానికి నోచుకోనున్నాయి. కార్పొరేట్ విద్యాసంస్థల స్థాయిలో సమీకృత గురుకులాలు ఉంటాయని భావిస్తున్నారు. ప్రభుత్వం కూడా అదే దిశగా చర్యలు చేపట్టి పేద విద్యార్థుల సంక్షేమానికి, వారి బంగారు భవిష్యత్తుకు కంకణం కట్టుకొని ముందుకు సాగుతుంది. ఈనెల 11న రాష్ట్ర మంత్రులు సమీకృత గురుకుల భవనాల నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు.

# కట్టుకున్న భర్తే యముడు..
# కాల్వలోకి తోసి కట్టుకథ అల్లిన భర్త సైదులు

-అంగన్‌వాడీ టీచర్ మృతి కేసులో వీడిన మిస్టరీ.. ఛేదించిన పోలీసులు

-వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు





**మిర్యాలగూడ, అక్టోబర్ 9 ప్రభాతవార్త** అనుమానంతో సాగర్ ఎడమకాల్వలోకి భార్యను నెట్టేసి హత్య చేసిన భర్తను వేములపల్లి పోలీసులు బుధవారం అరెస్ట్‌కు కోర్టుకు రిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడ డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు హత్య కేసు వివరాలను వెల్లడించారు. వేములపల్లి మండలం రావువారిగూడెం గ్రామానికి చెందిన పేరబోయిన సైదులు..మిర్యాలగూడ పట్టణానికి చెందిన కుమ్మరి అనూష(35)ను 16 ఏళ్ల క్రితం కులాంతర వివాహం చేసుకున్నారు. కాగా గత కొంతకాలంగా దంపతుల మధ్య విబేధాలు మొదలయ్యాయి.దీంతో భార్యపై వేధింపులకు పాల్పడుతున్నాడు. కాగా అనూష రావువారిగూడెం అంగన్‌వాడీ టీచర్‌గా బాధ్యతలను చేపడుతూనే మండలం లోని కామేపల్లి అంగన్‌వాడీ సెంటర్‌కు ఇంచార్జిగా వ్యవహరిస్తు న్నారు. ఈ క్రమంలో ఈనెల 5న సైదులు భార్య అనూషను బైక్‌పైతీసుకెళ్లి అంగన్‌వాడీ సెంటర్‌లో దింపారు. తిరిగి అదే రోజు సాయంత్రం 7గంటలకు బైక్‌పై అనూషతో స్వగ్రామం బయలుదేరాడు. ముందస్తుప్లాన్ ప్రకారం వేములపల్లి మండలం పరిధిలోని రావులపెంట దగ్గర నాగార్జునసాగర్ ఎడమకాల్వ వద్దకు రాగానే అనూషపై దాడి చేసిందు..అమెను బలవంతంగా కాల్వలోకి నెట్టేసిండు. అనుమానం రాకుండా ఉండేలా ప్రమాదం జరిగిందని చిత్రీకరించేందుకు బైక్‌ను కాల్వలోకి నెట్టడంతోపాటు తాను కాల్వలోకి దిగినట్లు డిఎస్‌పి చెప్పారు. బైక్ అదుపు తప్పి ఎడమకాల్వలో పడి అనూష ప్రమాదవశాత్తు గల్లంతైనట్లు నమ్మించే ప్రయత్నంచేశాడన్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా తానే తన భార్యను హత్య చేయాలన్న ఉద్దేశంతో కాల్వలోకి నెట్టేసినట్లు నేరంఒప్పుకున్నట్లు తెలిపారు. కాగా అనూష మృతదేహం గరిడేపల్లి మండలం పొనుగోడు రిజర్వాయర్‌లో లభించగా పోస్టుమార్టం చేసి మృతదేహన్నిబంధువులకు అప్పగించినట్లు చెప్పారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు పంపినట్లు డిఎస్‌పిచెప్పారు. కేసులో పురోగతిని ఛేదించిన మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, వేములపల్లి, మాడ్గులపల్లి ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, కృష్ణయ్యను డిఎస్‌పి అభినందించారు.

# సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి

*బీబీనగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త*

దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సరస్వతి దేవి అవతారంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఎదురుగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో బుధవారం మాజీ ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుధాకర్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు బొర్ర సంతోష రమేష్, మహదేవపురం మాజీ ఉప సర్పంచు దండెం అనిత ప్రభాకర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని బట్టుగూడెంలో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద సింగిల్‌విండో ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానంను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదే విధంగా



బ్రాహ్మణపల్లి, బట్టుగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు సుర్కం టి సత్తిరెడ్డి, పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్ తదితరులున్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

*బీబీనగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త*




బీబీనగర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి అనంతరం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ విశిష్టత పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు హరిశివకుమార్, సిబ్బంది తదితరులున్నారు.

## కాటమయ్య రక్షా పథకంపై గీత కార్మికులకు అవగాహన

*చౌటుప్పల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల వృత్తిలో ప్రమాదాలు చోటు చేసుకోవద్దన్న లక్ష్యంతో కాటమయ్య రక్షా పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని ఆబ్కారీ శాఖ ఎస్ఐ ఎన్.శంకర్ అన్నారు. దండుమల్కాపురంలో బుధవారం గీత కార్మికులకు కాటమయ్య రక్షా పథకంపై అవగాహన కల్పిస్తూ సేఫ్టీ మోకుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ హెడ్ కానిస్టేబుల్ తిరుమలేష్, నాయకులు పబ్బు రాజుగౌడ్, దేవేందర్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో విశ్రాంత ఉద్యోగి ఆత్మహత్య


*చౌటుప్పల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలో బుధవారం ఓ వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. బాతరాజు నర్సింహ(62) నారాయణపురం ఎంపిడిఓ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేసి ఇటీవలే విరమణ పొందాడు. గత పదేళ్ల క్రితం పక్షవాతంకు గురై చికిత్స పొందుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు. మంగళవారం తీవ్ర అనారోగ్య సమస్యతో ఇంట్లోనే క్రిమి సంహారక మందు సేవించి అడ్డం పడిపోయాడు. ఈ విషయాన్ని తడని మనవరాలు చూసి నాయనమ్మ సుగుణమ్మకు తెలిపింది. వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఉస్మానియాకు తరలించాలని సూచించడంతో చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. ఈ మేరకు మృతురాలి భార్య సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ యాదగిరి తెలిపారు.

## అవంతిపురంలో పిడుగుపాటు.. తప్పిన పెను ప్రమాదం

*మిర్యాలగూడ, అక్టోబర్ 9 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి పిడుగుపడి పడిప్రమాదం తప్పింది..స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పేరెల్లి చంద్రమ్మ భర్త మహంకాళీ ఇంటి పెరటిలో ఉన్న రెండు కొబ్బరి చెట్లపైనపిడుగు పడింది. పిడుగు పడడంతో కొబ్బరి చెట్లు కాలిపోయాయి. అయితే అ సమయంలో ఇంట్లోఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టంసంభవించలేదు.

## విధి నిర్వాహణలో గుండెపోటుకు గురై హెడ్ కానిస్టేబుల్ యాదగిరి మృతి

*చౌటుప్పల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద హైవే పెట్రోలింగ్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పుట్ట యాదగిరి(59) గుండె పోటుకు గురయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు తిప్పర్తి మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉపాధ్యాయ కొలువుకు 14 మంది ఎంపిక

*మునగాల ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ కొలువులో 14 మంది ఎంపికైనట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల నుండి ఎస్జీటీ స్కూల్ అసిస్టెంట్ సంబంధిత ఉత్తీర్ణతలో 14 మందికి డీఈఓ ఉత్తర్వులు అందడంతో వారిని హైదరాబాద్‌కు నియామక పత్రాలు తీసుకునేందుకు వెళ్లినట్లు చెప్పారు.

# 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలి

–డీఎస్సీ నియామకాల్లో బీసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం

**మునగాల ప్రభాతవార్త:** డీఎస్సీ నియామకాల్లో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, తద్వారా బీసీ బిడ్డలు ఎంతో మంది ఉద్యోగ నియామకాలకు దూరం కావాల్సిన పరిస్థితి దాపురించిందని, కావున తక్షణమే ఉద్యోగ నియామకాల్లో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జనాభాలో 62 శాతం ఉన్న బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు 6, 2 శాతం ఉన్న ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఎంతవరకు సమంజసమని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే విద్యా ఉద్యోగాలలో వెనుకబడిన బీసీలకు రిజర్వేషన్‌లతో తీవ్ర అన్యాయం జరుగుతుందని, అర్హత ఉన్న ఎక్కువ మార్కులు సంపాదించిన డీఎస్సీ నియామకాలలో



బీసీలకు ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు లభించకపోవడం బాధాకరమని అన్నారు. రానున్న కాలంలో బీసీలంతా ఐక్యమై ఉద్యమాలకు సిద్ధమవ్వాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు ప్రణయ్, నవీన్, నరేష్ గౌడ్, సురేష్ యాదవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూలో ప్రాధాన్యత

*నడిగూడెం,అక్టోబర్9, ప్రభాతవార్త :*

35వ రాష్ట్ర పీఆర్‌టీయూ కౌన్సిల్ సమావేశంలో మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు రాష్ట్ర కౌన్సిల్‌లో ప్రాధాన్యత కల్పించారు. తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సామినేని శ్రీనివాసరావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా వేణుగోపాలపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బండారు చంద్రారెడ్డికి రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. కరివిరాల మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న కాసాని నాగేశ్వరరావును రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పీఆర్‌టీయూ సంఘ పటిష్టతకు కృషి చేస్తామని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని





అన్నారు. రాష్ట్ర కమిటీలో ప్రాధాన్యత కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకుపోతూ సంఘాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. వారి ఎన్నిక పట్ల ఆ సంఘం నాయకులు నాగేశ్వరరావు, తోటయ్య, ఎంఈవో ఉపేందర్‌రావు, శ్రీనివాస్, పద్మావతి, నాగేశ్వరరావు, సాయిఈశ్వరి, శ్రీనివాస్‌రెడ్డి, గోపిరెడ్డి, ఖలీల్‌అహ్మద్ హర్షం ప్రకటించారు.

## మంచినీటి సహాయకుల శిక్షణ

*చిలుకూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త :*



మండలంలోని అన్ని గ్రామపంచాయితీల మంచినీటి సహాయకులకు బుధవారంలో చిలుకూరురైతు వేధిక యందు తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో గిరిబాబు మాట్లాడుతూ హుజూర్‌నగర్ గ్రామపంచాయితీల నుండి సిబ్బందిని నియమించుకొని వారికి హ్యాండ్‌బోర్డ్ రిపేర్లు పైప్‌లైన్ బోరుమోటార్ రిపేర్ చేయటంలో బాగంగా ఈ రోజుతో పాటు 16,17,18 తేదిలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపిఓ జగదీష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగులు పంచాయితీ కార్యదర్శి శంరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీదేవిగా అమ్మవారు

*చిలుకూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని జేజే నగర్ కాలనీలో ఏర్పాట్ చేసిన దేవి నవరాత్రోత్సవాలలో భాగంగాబుధవారం అమ్మ వారు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రోత్సవాలు సందర్భంగా కుంకుమార్చనలు నిర్వహించారుసౌభాగ్యాలకు సిహ్నాలుగా బావించే బొట్టు,కుంకుమ, గాజులను విరివిగా దరించడం జగన్మాతైన అమ్మవారికి ఎంతో ప్రీతికరమైనటువంటి బొట్టు తాంబూలాలతో అమ్మ వారిని అలంకరించారు. అదేవిదంగా మండలంలో కనకదుర్గమ్మ దేవి నవరాత్రుల ఉత్సవాలు మండపాల వద్ద నిర్వహించారు.

## సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత

*నడిగూడెం,అక్టోబర్9, ప్రభాతవార్త :*

మండలంలో దేవీనవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. బుధవారం దుర్గామాత సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పూజారులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శరన్నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నదానాలు చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## అన్నదానం మహాదానం: సిఐ రాములు

*కోదాడ ప్రభాతవార్త:*



అన్నదానం మహాదానమని పట్టణ సీఐ రాము అన్నారు. బుధవారం పట్టణంలోని కోదండ రామ స్వామి ఆలయంలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం విశేష దినం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుబండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్రా వెంకట నారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డారు. ట్రస్ట్ సామాజిక సేవలు అభినందనీయమన్నారు. మరో ముఖ్యఅతిథి మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ, నేమ్మాది దేవమణి మహిళా కౌంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు యర్రా భారతమ్మ, యర్రా శ్రీనివాసరావు, జ్యోతి, యర్రా చంద్రశేఖర్, అనూష, వశిష్ట, గాయత్రి, విదిజ్ఞ చారుహాసిని, దేవాలయ ధర్మకర్తలు నాగుబండి లక్ష్మయ్య, రంగా, పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, యాద సుధాకర్, పత్తి నరేందర్, కిషోర్, సత్యనారాయణ, గరిణె శ్రీధర్, రవికుమార్, బండారు శ్రీనివాసపాల్గొన్నారు.

## పిఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోదాడ వాసి

*కోదాడ ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లో జరిగిన పీఆర్‌టీయు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోదాడకి చెందిన కొండా వెంకటేశ్వర్లుని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగెల్ల జితేంద్రరెడ్డి, తీగల నరేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంగరి లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## సబ్ కోర్టు ఏపీపీగా సిలివేరు

*కోదాడ ప్రభాతవార్త:*



కోదాడ సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది శిలివేరు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కోదాడ బార్ అసోసియేషన్‌లో గత మూడు దశాబ్దాలుగా సిలివేరు వెంకటేశ్వర్లు న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారు. ఆయన గతంలో కోదాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా, ఎస్సీఖ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. వెంకటేశ్వర్లు విద్యాభ్యాసం 10వ తరగతి వరకు చిట్యాల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ రామన్నపేట ప్రభుత్వ కళాశాలలో, డిగ్రీ హైదరాబాద్‌లోని అంబేద్కర్ కళాశాలలో, లా డిగ్రీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఏపీపీగా ఎంపికైన సందర్భంగా సిలివేరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదాములు తెలిపారు. కాగా కోర్టులో ఏపీపీగా విధుల్లో చేరుతున్న వెంకటేశ్వర్లును స్నేహితులు, న్యాయవాదులు, పురప్రముఖులు అభినందించారు.

## పిఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పందిరి

*మునగాల ప్రభాతవార్త:*



పిఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పందిరి బ్రహ్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని తిమ్మా రెడ్డి గూడెం పాఠశాల ఉపాధ్యయులుగా పనిచేస్తున్న తనను హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా, మండల నాయకులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. పిఆర్‌టియు సంఘ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పందిరి బ్రహ్మారెడ్డిని రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## హైదరాబాద్‌కు తరలి వెళ్లిన నూతన ఉపాధ్యాయులు



**కోదాడ ప్రభాతవార్త:** హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ 2024లో ఎంపికైన ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు కోదాడ నుండి అధికారులు డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులను బుధవారం బస్సుల్లో హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌కు వెళుతున్న బస్సులను జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి కోదాడ తహసిల్దార్ వాజిద్ అలీ, ఎంఈఓ సలీం షరీఫ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అభ్యర్థులను సమీకరించి అన్ని సౌకర్యాలను కల్పించి హైదరాబాద్కు తరలించినట్లు పేర్కొన్నారు. కోదాడ డివిజన్ నుండి మొత్తం 95 మంది రెండు బస్సుల్లో పోలీసు ఎస్కార్ట్‌తో తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు తల్లాడ శ్రీనివాసరావు, మాగి గురవయ్య, ఉపేందర్ రావు, పిడతల వెంకటేశ్వర్లు, పట్టణ ఆర్‌ఐ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఇసురాజు అభిరామ్ ఎంపిక

పెద్దవూర, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



సీబీఎస్ఈ క్లస్టర్ జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు పెద్దవూర మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇసురాజు వెంకట్ యాదవ్ - సువర్ణ దంపతుల కుమారుడు ఇసురాజు అభిరామ్ ఎంపికయ్యాడు. ఈనెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉయ్యూరులో నిర్వహించిన బాస్కెట్ బాల్ రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి పోటీల్లో అభిరామ్ ఉత్తమ ప్రతిభ కనబర్చిన గోల్డ్‌మెడల్ సాధించడంతో ఈనెల 14వ తేదీన ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అభిరామ్‌ను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లోను చక్కని ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

## గంజి అనంతలమ్మ మృతికి పిన్నపురెడ్డి ఆర్థిక సహాయం

కట్టంగూర్,అక్టోబర్ 9,ప్రభాతవార్త



మండలంలోని కలిమెరకు చెందిన గంజి అనంతలమ్మ అనారోగ్యంతో మృతిచెందిడంతో మండలంలోని కలిమెరకు చెందిన మండల కాంగ్రెస్ నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాలమేరకు రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డితోపాటు కత్తుల శంకర్, కట్ట బాలు, తండు నరి ్సంహ, కత్తుల అయ్య, కమ్మంపాటి వెంకన్న, పూదూటి నరహరి, గాదగోని రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆహార సంస్థ జిల్లా కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త



నల్గొండ జిల్లా భారత ఆహార సంస్థలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటపాటలతో తెలంగాణ పూల పండుగ నిర్వహించారు. బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపేలా రంగురంగుల ముగ్గులతో సంస్థ ప్రాంగణాన్ని అలంకరించి సంప్రదాయ బద్ధంగా వేడకను నిర్వ హించారు. మిని ఇండియాను ప్రతిబింబించేలా భారతీయ సంస్కృతిలోని వైవిధ్యాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నల్గొండ ఇన్‌చార్జి డివిజనల్ మేనేజర్ హీరా సింగ్ రావత్, ఏజియం (క్వ్యాసి) డా.రాఘవేంద్ర సింగ్, మహిళ ఉద్యోగినుల ప్రతినిధి కృష్ణవేణి, సీనియర్ అధికారులు ప్రసాద్, రఘుపతి, బిల్లా శ్రీనివాసరావు, రవికుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎస్‌హెచ్‌ఓగా ప్రభాకర్‌రెడ్డి

బీబీనగర్, అక్టోబర్ 9 పభాతవార్త

రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లోని యాదాద్రి భువనగిరి జోన్ పరిధిలో బీబీనగర్ పోలీస్ స్టేషన్‌ను ఎస్‌హెచ్‌ఓ స్థాయికి పెంచుతూ రాచకొండ సిపి సుదీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం బీబీనగర్ ఎస్‌హెచ్‌ఓగా ప్రభాకర్‌రెడ్డిని నియమించారు. ప్రభాకర్‌రెడ్డి భువనగిరి రూరల్ సిఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా సహకరించాలని కోరారు.

## తపాలా సిబ్బందికి సన్మానం

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 9:



జాగృతి ప్రకాశన్ అధ్వర్యంలో 150వ తపాలా దినోత్సవం సందర్భంగా అనుముల మండలం హాలియా తపాలా శాఖ సిబ్బందిని బుధవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా విభాగ్ గ్రామ వికాస్ ప్రముక్ గుర్రం ప్రభాకర్‌రెడ్డి, ఖండ సంపర్క్ ప్రముక్ రాయపోలు మురళీకృష్ణ,, పర్యావరణ ప్రముఖ్ వీరయ్య, సంస్కృత భారతి సంయోజక్ గాయకవాడ అక్కయ్యబాబు, కంచర్ల సోమారెడ్డి, పాపారావు, కొత్తూరు చినరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవీ రైడ్స్ షోరూం ప్రారంభం

బీబీనగర్, అక్టోబర్ 9 పభాతవార్త



బీబీనగర్ సమీపంలో ఈవి రైడ్స్ షోరూంను బుధవారం ప్రారంభించారు. బండ గణేష్, బండ రేవంత్‌కుమార్, నంద హరీష్, కాకర్ల నవీన్, అల్లాదుర్గం శ్రీనాధ్, ముంతా శ్రీకాంత్, నరేష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ క్యామ మల్లేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు బోయపల్లి కొండల్‌రెడ్డి, రెడ్యానాక్, కుంకునూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చిట్యాల రూరల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 13వ వార్డుకి చెందిన గోలి అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులు బుధవారం నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాతనర్సింహ గౌడ్ హాజరై అంజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చీమల వీరేశం, టేకుల అంజిరెడ్డి, పాలకేంద్రం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు మాధవిసుధాకర్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ అరూరి నరసింహ, నాయకులు ఏనుగు పద్మారెడ్డి, కాటం సత్తయ్య, కంచుకొమ్ముల శ్రీనివాస్, నాతి బిక్షమయ్య, ముడుపు యాదిరెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి, పబ్బుగిరి ప్రసాద్, అంశల శ్రవణ్‌కుమార్, కూరాకుల సురేష్, గోలి శంకరయ్య, గుండెపురి చంద్రయ్య, గోలి భిక్షమయ్య, వీరమల్ల మల్లేష్, గోలి శంకరయ్య, నందిపాటి యాదయ్య, గోలి అరవింద్, సురేష్, నరేష్, బైకాని మహేష్, స్వామి యాదవ్ తదితరులు ఉన్నారు.

## సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 9:



దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హాలియా మున్సిపాలిటీ అంగడి బజార్‌లో అహల్య యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు బుధ వారం సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విదంగా గురువారం మద్యాహ్నం మహాన్నదాన కార్యక్రమం, సాయంత్రం బతుకమ్మలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లబోయిన విజయ్‌కుమార్, వాసికర్ల వినయ్‌రెడ్డి, గుర్రం అమరేందర్‌రెడ్డి, కాంసాని వెంకట్‌రెడ్డి,కాకునూరి అయ్యప్పరెడ్డి, నామ శివ, శంకర్, రాహుల్, బొమ్మపాల కోటి, మధు, సాయి, చింటూ, కోటి, పప్పు, ప్రశాంత్, సరస్వతి, కోటేశ్వరీ, అనూష, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దర్మ స్టూడెంట్ యూనియన్ మొదటి వార్షికోత్సవం

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 9:



ధర్మ స్టూడెంట్ యూనియన్ మొదటి వార్షికోత్సవం, రాజనీతిజ్ఞుడు మాన్యూవర్ కాన్షిరాం 18వ వర్ధంతిని హాలియాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధర్మ స్టూడెంట్ యూనియన్ నల్లగొండ జిల్లా కన్వీనర్ పెరిక సురేష్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ ఉద్యమ పోరాట స్పూర్తితో అట్టడుగు అణగారిన వర్గాల బానిసత్వ విముక్తికి శాశ్వత పరిష్కారం రాజ్యాధికారమే అని విశ్వసించి ఉత్తర్‌ప్రదేశ్‌లో బహుజన రాజ్యాన్ని సాధించి అనంతరం దక్షిన భారత దేశానికి వచ్చి కొంత కాలానికే మరణించడం జరిగిందని, తెలంగాణ మాన్యూవర్ కాన్షిరాం అశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో తేలపాటి అన్నమయ్య, అడెపు సిద్దూ, తరుణ్, వంకర్, చందు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేగువేరా నేటి యువతరానికి స్ఫూర్తి : ఎస్ఎఫ్ఐ



హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 9:

ప్రపంచ విప్లవకారుడు చేగువేరా నేటి యువతరానికి స్పూర్తి అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ అన్నారు. బుధవారం హాలియాలో దొడ్డి కొమరయ్య భవన్‌లో చేగువేరా 58వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా ఎవరికి అన్యాయం జరిగినా స్పందించడానికి సిద్దంగా ఉండాలని చెప్పిన మాటలను నేటి యువతరం గుర్తు చేసుకోవాలన్నారు. వైద్య వృత్తిలో, ఇంజనీరింగ్ విద్యలో పట్టా పుచ్చుకని బహు బాషలలో అనార్గలంగా మాట్లాడే ప్రావిణ్యం రచయితగా, కవిగా రాణించిన వ్యక్తి చేగువేరా అని కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, మండల కమిటీ సభ్యులు చందు, జానీ, వర్షిత్, ఈశ్వర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నా తపనంతా గ్రామాభివృద్ధికోసమే

...సామాజిక కార్యకర్త సంతోష్ యాదవ్

**మర్రిగూడ,9అక్టోబర్,ప్రభాతవార్త:** యరగండ్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన తపన,లక్ష్యం అని సామాజిక కార్యకర్త,యువజన నాయకుడు ,విద్యావేత్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.బుధవారం మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో 25 ప్రధాన కూడళ్లు, దేవాలయాల ఆవరణలో 50 సిమెంట్ బేంచీలను ఆయన తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో సేవా కార్యక్రమాలు, యువతను వివిద రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నానని అన్నారు. ఇందులో భాగంగా గ్రామస్తుల సూచన మేరకు గ్రామస్తులు కూర్చునేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.వీటిని ఏర్పాటు చేయడం వల్ల నలుగురు ఒకచోట చేరి గ్రామానికి సంబందించిన అభివృద్ధి కార్యక్రమాలు ,గ్రామ పురోగతికి సంబందించిన అంశాలను చర్చించుకునేందుకు వీలవుతుందని



ఆయన అన్నారు.మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు గ్రామస్తులు ,యువత సహకారం అందించాలని సంతోష్ యాదవ్ కోరారు.ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజి వైస్ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజి ప్రజా ప్రతినిధులు , సింగిల్‌విండో డైరెక్టర్లు, మాజి వార్డు సభ్యులు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనం

...ప్రత్యేక పూజలు నిర్వహించిన జితేందర్‌రెడ్డి



**చింతపల్లి,9అక్టోబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.దుర్గామాత నవరాత్రుల సందర్భంగా బుధవారం అమ్మవారు సరస్వతిదేవిగా దర్శన మిచ్చారు. తీదేడు (వెంకటంపేట) గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద తీదేడు మాజి సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి కవిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారితోపాటు సోనాగంటి కృష్ణమాచారి నాగమణి, సోనాగంటి శివ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ కార్యనిర్వాహక సభ్యులు మర్రు శ్రీదేవి ప్రభాకర్‌రావు, తంగేడు అనూష దీపక్, కొరివి యాదగిరి భాగ్యశ్రీ,కాయితి ఇందిరమ్మ కొండల్‌రెడ్డి,ఐతమోని మల్లయ్య భాగ్యమ్మ,రాసిక ఇద్దిరాములు, మాజి సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్ నిర్మల, మర్రు మీనా రావు అర్చన,కాయితి జయమ్మ ,కాయితి వసంత, కాయితి యాదమ్మ,కాయితి రజిత విష్ణువర్ధన్‌రెడ్డి, అంకం చెన్నయ్య లక్ష్మమ్మ,నున్నగోపుల శివ పుష్ప,మర్రు మంజుల వెంకటేశ్వర రావు,నెలపట్ల మురళి, జేజాల పర్వతరెడ్డి అలివేలు,మర్ల శంకరయ్య, ఐతమోని కార్తీక్, నిమ్మల ఇందిరమ్మ,గ్రామ ప్రజలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రంగా తరలిస్తున్న ఆవులు, ఎద్దుల పట్టివేత

*కట్టంగూర్,అక్టోబర్ 9,ప్రభాతవార్త*



అక్రమంగా డిసిఎం వాహనంలో కబేళాలకు తరలిస్తున్న డిసిఎం వాహనాన్ని కట్టంగూర్ ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈమేరకు ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం కట్టంగూర్ పోలీసులు బుధవారం మధ్యాహ్నం సమయంలో వాహనాలను తనికీ చేస్తుండగా సూర్యాపేట నుంచి హైద్రాబాద్ వైపునకు వెళ్తున్న డిసిఎం వాహనాన్ని పట్టుకోగా అందులో 22ఆవులు, 36ఎద్దులు ఉన్నట్లు తెలిపారు. ఈమేరకు వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

*చిట్యాల రూరల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన బొబ్బలి లక్ష్మమ్మ, పాకాల చిన్నపెద్దులు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో వైద్యం పొందారు. పేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ద్వారా సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం నుంచి లక్ష్మమ్మకు రూ. 18వేలు, చిన్న పెద్దులుకు రూ. 17వేల 500 మంజూరు కావడంతో బుధవారం అందుకు సంబంధించిన చెక్కులను లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఆయన, పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి సభ్యుడు పోలగోని స్వామి, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, దుబ్బ గోపాల్, మేడబోయిన శ్రీనివాస్, కురుపాటి లింగయ్య, గంగాపురం వెంకన్న, అంతటి వెంకన్న, గుంటోజు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# సరస్వతీ దేవి అవతారంలో అమ్మవారు

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*



సరస్వతీ దేవి అవతారంలో అలంకరించబడిన దుర్గామాతకు బుధవారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ అష్టలక్ష్మి ౹ శ్రీ చక్రవాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారికి ఆర్యవైశ్యులు 7వ రోజు కూడా భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో సోమ కేశవులు శ్రీదేవి దంపతులు, మారం వెంకటేశ్వర్లు ప్రసనలక్ష్మి, పోల శ్రీనివాసులు ధనలక్ష్మి, సముద్రాల లక్ష్మినారాయణ సుజాత దంపతులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, నీల లక్ష్మయ్య, వీరమళ్ల వెంకటయ్య, జిన్నం రామూర్తి, బూర్గు కుమార్, ఆకుతోట లక్ష్మినారాయణ, దాచేపల్లి వెంకటేశ్వర్లు తదితర భక్తులు పాల్గొన్నారు.

# సరస్వతీదేవీగా దర్శనమిచ్చిన అమ్మవారు

*కట్టంగూర్,అక్టోబర్ 9,ప్రభాతవార్త*

దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చెర్వుఅన్నారంలోని దసరా గడ్డ దుర్గామాత యువసేన ప్రతిష్టించిన దుర్గమాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా బుధవారం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు కుటుంబసభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసరస్వతిదేవి అవతారంలో అమ్మవారూ దర్శన మిచ్చారు. ఈ సందర్బంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దసరా గడ్డ దురా మాత యువసేన సభ్యులు కక్కిరేణి నవీన్‌గౌడ్, దెందే శేఖర్,తేలు ప్రశాంత్, నంద్యాల నవీన్‌రెడ్డి, పొన్న శ్రీనివాస్, సట్టు శివ, బన్నీ పాల్గొన్నారు.



మునుగోడు వార్త

# నాటు సారాయి స్థావరాలపై దాడి

...బెల్లం పానకంను ధ్వంసం చేసిన పోలీసులు

**మర్రిగూడ,9అక్టోబర్,ప్రభాతవార్త:** నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దేవ్ల తండా, గట్టుప్పల్ మండల నందు బుధవారం ఎక్సైజ్ శాఖఅధికారులు నాటు సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించి, నాటు సారాయికోసం తయారు చేసిన 50లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో నాంపల్లి,చండూరు ఎక్సైజ్ బృందం,గట్టుప్పల్ పోలీసులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయండి

..ఎంపిడివో సుజాత



**చింతపల్లి,9అక్టోబర్,ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించబడతాయని ఎంపిడివో సుజాత ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారులు బతుకమ్మ సంబరాలను మండలంలోని పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు ,కార్యక్రమానికి గ్రామ ప్రజలు,ప్రజా ప్రతినిధులు ,అధికారులు వివిద రాజకీయ పార్టీ నాయకులు విచ్చేసి బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని అన్నారు.

# గునికంటి నర్సింహగౌడ్ మృతి బాధాకరం

...మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

...ఉప్పు శ్రీశైలం



**చింతపల్లి,9అక్టోబర్,ప్రభాతవార్త:** గునికంటి నర్సింహగౌడ్ మృతి బాధాకరమని మాజి ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం అన్నారు. కుర్మేడు గ్రామానికి చెందిన నర్సింహగౌడ్ మూడు రోజులు క్రితం మరణించడంతో బుధవారం మాజి ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆర్థిక సహాయంగా 5వేల రూపాయలు అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.వారివెంట మాజి సర్పంచ్ కుర్మేటి బజారు.మాల్ మార్కెట్ డైరెక్టర్ గౌని జంగయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య,గీత కార్మిక అధ్యక్షులు గౌని రవి, గౌడసంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య, యాచారం యాదయ్య, అనంతుల మల్లేష్, అలవాల జంగయ్య, చిక్కొండ జంగయ్య, ఏకరి వెంకటయ్య, అలవాల రాఘవులు,తదితరులు ఉన్నారు.

# ముగిసిన నీటి సహాయకుల శిక్షణాతరగతులు



**డిండి,అక్టోబర్ 9,ప్రభాతవార్త** డిండి మండల పరిషత్ కార్యాలయంలో సెప్టెంబర్ 4వ తేదీ నుంచి నిర్వహిస్తున్న అంతర్గత మిషన్ భగీరథ శాఖ నిర్వహిస్తున్న గ్రామీణ మంచినీటి సహాయల శిక్షణ తరగతులు బుధవారంతో ముగిఆయి. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న గ్రామ మంచినీటి సహాయకులను, అధికారులు శిక్షణ ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో డిఈ కె.నగేష్, ఎఈఈ జి.ధనుంజయ్, జూనియర్ అసిస్టెంట్ పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సరస్వతీ దేవి అలంకరణలో దుర్గాదేవి






### దుర్గాదేవికి ప్రత్యేక పూజలు
### చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు వితరణ

**చిట్యాల రూరల్, అక్టోబర్ ౦౯, ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలో రుద్ర బైరవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారు బుధవారం చదువుల తల్లి సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్వేత పద్మాన్ని అధిష్టించి వీణ, కమండలం, అక్షరమాలను ధరించి, అభయ ముద్రతో విరాజిల్లే శ్రీసరస్వతీ దేవి అలంకరణలో కొలువై ఉన్న దుర్గాదేవి మండపాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కొలను వెంకటేష్‌గౌడ్, ఆగ్రామ మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్ దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారికి మంగళహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి జన్మనక్షత్రం మూల నక్షత్రం కావడంతో విద్యార్థులకు చదువు బాగా రావాలని వారు కొనుగోలు చేసిన నోట్‌బుక్స్, పెన్నులు అమ్మవారి చెంతన ఉంచి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో మండలంలోని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధిం చాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత అంతటి నరేష్, బొడిగె శ్రీనివాస్, అంతటి వెంకటేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అంతటి శివకుమార్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శివ, ఉత్సవ కమిటి సభ్యులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిఎస్సీలో మెరిసిన గుండ్రాంపల్లి యువత


### మండలంలో 14 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకం
### గుండ్రాంపల్లిలో 8 మంది, వెలిమినేడులో ముగ్గురు, ఉరుమడ్లలో ఇద్దరు, పెద్దకాపర్తిలో ఒకరు నియామకం




**చిట్యాల రూరల్, అక్టోబర్ ౦౯, ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన ఎనిమిది డిఎస్సీలో ప్రతిభ చాటి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారి తల్లితండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. కుటుంబ కష్టాలు చేసి ప్రభుత్వ కొలువు సాధించి వారి శ్రమకు కానుకగా అందించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదరైనా అడ్డంకులు దాటి ప్రణాళికాబద్ధంగా, పట్టుదలతో చదివి అనుకున్నది సాధించారు. కలల కొలువు కైవసం చేసుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ప్రస్తుత పోటీ ప్రపంచంలో రేయింబవళ్లు కష్టపడి చదివి గ్రామంలోని ఐదుగురు మహిళలు, ఇద్దరు పురుషులు ఇటీవల ప్రకటించిన డిఎస్సీ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. వీరిలో గోపగోని శ్రీనివాస్ (ఎస్జీటీ), గోపగోని ఉజ్వల (ఎస్జీటీ), గోపగోని స్వప్న (ఎస్జీటీ), కుంభం రజిత (ఎస్జీటీ), రాచకొండ, గాయత్రి (ఎస్జీటీ), యండి ఆరీఫ్ (హెచ్జీటీ), గాదరి స్వప్న (స్కూల్ అసిస్టెంట్)లతో పాటు 2007 డిఎస్సీ అభ్యర్థి ఎసిరెడ్డి రమాదేవి (ఎస్జీటీ) ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. మొత్తం గుండాంపల్లి నుండి ఎనిమిది మందికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించడంతో వారి వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వెలిమినేడు గ్రామానికి చెందిన మస్సు విజయ (ఎస్జీటీ), కూరెళ్ల సింధు (ఎస్జీటి), పెరి లింగస్వామి (స్కూల్ అసిస్టెంట్) ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఉరుమడ్లకు చెందిన సుంకరి సుధాకర్ గౌడ్ (ఎస్జీటి), బడ్డు సంధ్య (ఎస్జీటి)లు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. పెద్దకాపర్తి గ్రామానికి చెందిన లలిత (ఎస్జీటి) ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంపట్ల ఆయా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఎంపికైన అభ్యర్థులందరూ బుధవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు చేతుల మీదుగా ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్నారు. దసరాసెలవులు పూర్తయ్యేలోగా ఎంపికైన అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలలు కేటాయించిన తర్వాత విధుల్లో చేరే అవకాశం ఉందని తెలిపారు.

## 12న దసరా పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**చిట్యాల, అక్టోబర్ ౦౯, ప్రభాతవార్త:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 12వ తేదిన దసరా పండగను ప్రశాంతంగా నిర్వహించు కోవాలని మున్సి పల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి కోరారు. చిట్యాల మున్సి పాలిటీ కార్యాలయంలో బుధవారం దసరా పండగ నిర్వహణపై నిర్వహించిన అఖిల పక్ష పార్టీల



సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం సద్దల బతుకమ్మ పండగను నిర్వహించుకోవాలన్నారు. దసరా పండగ సందర్భంగా పట్టణ ప్రజలంతా ప్రశాంతంగా ఆనందోత్సవాలతో నిర్వహించుకోవాలని పండుగ నిర్మాణకు తగిన ఏర్పాట్లను చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు, వివిధపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలి;

### కాంగ్రేస్ నాయకులు దైద రవీందర్

*రామన్నపేట, అక్టోబరు9 ప్రభాతవార్త*



ప్రతీ ఒక్కరూ భక్తిమార్గంలో నడుస్తూ దైవచింతనను అలవర్చుకోవాలని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సూచించారు. మండలంలోని వెల్లంకిలో ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి మహోత్సవంలో బుదవారం ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ పార్టీ మాజీ కార్యదర్శి తాటిపాముల శేఖర్‌గౌడ్, పార్టీ గ్రామశాఖ అద్యక్షుడు పెద్దులు, సీనియర్ నాయకులు యడగిరి రమేష్, శేఖర్, శ్రీను, చెరుపల్లి శేఖర్, కమిటీ అద్యక్షులు వనం ఉపెందర్, ఐటిపాముల శివగణేష్ తదితరులు పాల్గొన్నారు




## ధనలక్ష్మికి నివాళులర్పించిన మాజీ ఎంపిటిసి

*నకిరేకల్ 09 ప్రభాతవార్త*



నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన అయిటిపాముల ధనలక్ష్మి అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యలను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గ్రామ మాజీ ఎంపిటిసి ఇమ్మడపాల లక్ష్మి వెంకన్న. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్ము వెంకటేశం, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి గోనె నరసింహరావు, మోర్సు నరసింహ, జిల్లా డాకయ్య, జిల్లా సంపత్, ఆలకుంట్ల యాదగిరి, గాదె రాజు, జిల్లా సంజయన తదితరులు నివాళులర్పించారు.

## దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న దైద రవిందర్

*నకిరేకల్ 09 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ వెంకటేశ్వర (విటి) కాలనీలో కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహం దగ్గర నిర్వహించినటువంటి చండి యాగంలో పాల్గొని విగ్రహ నిర్వాహకులు ఆహ్వానం మేరకు కనకదుర్గ దేవిని దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవిందర్.తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు పనుల పరిశీలన

### పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి

**చిట్యాల రూరల్, అక్టోబర్ ౦౯, ప్రభాతవార్త:** వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి తెలిపారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు పనులను ఆయన బుధవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న స్థలంలోని పిచ్చి మొక్కలను తొలగించి, స్థలాన్ని చదును చేయించి, రైతులకు వెంటనే అందుబాటులో తీసుకురావాలని, ధాన్యం విక్ర యించేందుకు వచ్చిన రైతులకు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరక్టర్ ఏదుళ్ళ అజిత్‌రెడ్డి, సీఈవో బొంతల రాజిరెడ్డి, రైతులు పరమేష్, రామకృష్ణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మల్కాలపల్లి గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన వెంకటాపూర్ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి కుమారుడు, కల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ దుర్గ వే బ్రిడ్జి అండ్ వాషింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు కానుకగా చీరలను అందించేదని, అట్టి సాంప్రదాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేసిందని అన్నారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సెక్రెటరీ జనరల్ శాగార్ల పరమేష్ యాదవ్, పీఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బబ్బూరి



రవీందర్ గౌడ్, మాజీ సర్పంచులు నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, బిచ్చు నాయక్, సురేష్, భూక్యా రాంజీ నాయక్, అనుముల వెంకట్ రెడ్డి, సింగం వెంకటేశ్, గోవిందా చారి, అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, గుగులోత్ బద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంలో ఆయుధ పూజ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంలో ఆయుధ పూజా బుధవారం టీజీ ఎస్‌పిఎఫ్ సిబ్బంది ఆయుధ పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ.భాస్కర్ రావు, అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, టెంపుల్ చైర్మన్, ఎన్.త్రినాథ్, కమాండెంట్, ఎస్‌పీఎఫ్, డి.భాస్కర్ డిఈఓ,



ఇన్‌స్పెక్టర్ కె.శేషగిరి రావు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, ఇతర సిబ్బంది, ఆయుధ పూజాలో పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యువ మోర్చా మండల అధ్యక్షుడు కానుగంటి భాస్కర్ యాదవ్ ఆధ్వరనంయలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్నం పిల్ మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోదీ చేస్తున్న సంక్షేమ పథకాలకు యువతకు పెద్దపీట వేస్తున్నారని, యువత ఆకర్షతులై సభ్యత్ నమోదు కార్యక్రమంలో ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రతి యువ మోర్చా కార్యకర్త ప్రతి గడపను ప్రతి యువతీ యువకులను కలిసి బీజేపీలో చేర్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు శత్రు నాయక్, జిల్లా



ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మేకల పాండు, పాముల ప్రవీణ్, మోహన్ నాయక్, నరేందర్ నాయక్, గోగికర శ్రీనివాస్, బోయిని కృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్న అన్నదానం మిన్న

## -ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

రాజాపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :

అన్ని దానాలలో కన్న అన్నదానమే మిన్న అని అన్నదానం మహా శ్రేష్ఠమైనదని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. రాజాపేట మండలం దూదివెంకటాపురంలో దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద అన్నప్రసాద దాత గుల్లెన మంజుల - అయిలయ్య అన్నప్రసాద వితరణను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీర్ల అయిలయ్య హాజరై అన్నప్రసాద వితరణను ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భక్తితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దుర్గా యూత్ అసోసియేషన్‌ను అభినందిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలకు సహాయం చేయడానికి తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. ప్రజా సేవతో పాటు సామాజిక సేవ చేసే వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిమ్మి శివకుమార్, గుల్లెన శివాజీ, చిమ్మి సత్యనారాయణ,



యు.బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, నాయకులు ఇంజ నరేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

మోత్కూర్ ప్రభాతవార్త:

కొడంగల్‌లో జరిగే పాదయాత్రకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు మోరిగాల శ్రీను, బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిట్ట సాయికుమార్, నాయకులు అన్నందాసు, విద్యసాగర్, బందేల శ్రీను, గజ్జెల్లి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీగణపతిస్వామివారికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు అక్టోబర్ 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, సువర్ణ కాలనీలోగల శ్రీవిఘ్నేశ్వర ఆలయంలో, శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామివారి ఆలయంలో గల శ్రీవినాయకునికి, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగా శ్రీగణపతిస్వామి వారికి సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# తెగుళ్లను ముందస్తుగా గుర్తించాలి

## శాస్త్రవేత్త చిన్నానాయక్

మిర్యాలగూడ, అక్టోబర్ 9 ప్రభాతవార్త



వరిపొట్ట దశలో ఉన్న సమయంలో వరికి సోకే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా మందులు పిచికారి చేయాలనిడి .ఐ. అర్.అర్. శాస్త్రవేత్త డాక్టర్ చిన్నానాయక్ అన్నారు. మిర్యా మండలం జప్తివీరప్పగూడెంలో బుధవారం మిర్యాలగూడమండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్‌తో కలిసి వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ తీవ్రత, ఉబ్బ ఉండడం వలన పొలాలకు దోమలు పెరిగి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. దోమలు వరి దుబ్బలపై చేరి పంటను నాశనం చేస్తాయని తెలిపారు. వాటి నివారణకు అవతార్, పల్సార్, కాంటాప్‌ప్లస్ వంటి మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సఫీ, రమేష్, రైతులు శ్రీనివాస్‌రావు, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలి

## ఎమ్మార్వో ప్రమీల

త్రిపురారం,9అక్టోబర్,ప్రభాతవార్త:



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన అభ్యర్థులు వచ్చే నెల 6 లోగా ధరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు.బుధవారం స్థానికంగా మాట్లాడుతూ 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 27(5) (బి)ని అనుసరించి 01/1 1/2018 నుండి 01/11/2 024 మధ్య గల ఉపాధ్యాయులు,అధ్యాపకులు నివాసవర్గవాసి అయిఉండి 6 సంవత్సరాలలో కనీసం 3 సంవత్సరాలు (నిరంతరంగా కాకుండా విడతలవారిగా పని చేసినప్పటికీ) సెకండరీ, ఆపై విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు,/అధ్యాపకులుగా బోధన చేసినవారు నిర్ధేశిత ఆన్‌లైన్‌లో విద్యాసంస్థల పేర్లు,పని చేసిన సంవత్సరాలు తెలియజేస్తూ ఫారం నెంబర్ 19లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.వీరు రెగ్యులర్ ప్రాతిపదికన పని చేస్తున్నవారితోపాటు ప్రైవేటు/అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయ/అధ్యాపకులు జిల్లా స్థాయి పర్యవేక్షణ అధికారి ధృవీకరించిన ధృవపత్రాలతో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి పాత ఓటరు ఓటరు జాబితా లేనందున అర్హులైనవారందరూ పాస్‌ఫోటోతో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.పూర్తిచేసిన ధరఖాస్తులను నివేదిత సమయంలో కార్యాలయ పని వేళ్లల్లో నివాస ప్రాంతంలోని తహసీల్దార్‌కు సవర్పించాలన్నారు.ధరఖాస్తుల విచారణ సమయంలో విచారణ అధికారికి అవసరమున్న ఒరిజినల్ ధృవపత్రాలు చూపాలన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గిరిజన విద్యార్థిని

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలంలోని కర్షల గడ్డతండా, ధర్మారం గ్రామానికి చెందిన గుగులోతు దసిలి బయోలాజికల్ సైన్స్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించింది. మొదటి నుండి చదువులో చురుకుగా ఉండి ఎంతో పట్టుదలతో కృషి చేసి ఈ ఉద్యోగానికి అర్హత సాధించడం ఎంతో హర్షనీయమని గ్రామస్తులు, మండల వాసులు తెలిపారు. దస్లీ ప్రభుత్వ పాఠశాలలో చదివి తదుపరి భువనగిరి ప్రతిభా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, నవభారత్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ, ఎస్ఎల్ఎన్ఎస్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్టాన్ఫోర్డ్ కాలేజీలో బిఈడీ చేసి, మామూలు గిరిజన తండా నుంచి వచ్చిన ఒక పేద అమ్మాయి స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపిక కావడం ఎంతో గర్వనీయమని దసలి వాళ్ళ అమ్మానాన్నలు భీముడు, అంబి సంతోషం వ్యక్తం చేశారు.

# క్రీడా రంగంలో తెలంగాణను దేశంలోనే ముందుంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**

బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖేలో ఇండియా ఉమెన్ ఖోఖో తెలంగాణ రాష్ట్ర సెలక్షన్ ట్రయల్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయస్థాయి సెలక్షన్స్‌కు నిర్వహిస్తున్న ట్రయల్స్‌లో క్రీడాకారులందరూ రాణించాలని కోరారు. గతంలో తెలంగాణకు ఈ క్రీడలలో సిల్వర్ మెడల్ వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే క్రీడా రంగంలో ముందుంచేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో భాగంగా గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి భవిష్యత్ ఒలంపిక్స్‌లో రాష్ట్రం ముందుండే విధంగా చూస్తుందని చెప్పారు. ఆటో డ్రైవర్ కుమారుడైన టాప్ బౌలర్ సిరాజ్‌కు ప్రభుత్వం తరఫున గ్రూప్ వన్ ఉద్యోగంతో పాటు 500 గజాల స్థలాన్ని అన్ని రకాల సౌకర్యాలు కల్పించిందని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని మంత్రి కోరారు. జనాభాలో ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉన్న భారత్ ఒలంపిక్స్ పథకాల్లో చివరి నుండి రెండో స్థానంలో ఉందని సౌత్ కొరియా లాంటి చిన్న దేశం రెండు వందల మెడల్స్ సాధిస్తే మన దేశం రెండు మెడల్స్ సాధించడం బాధాకరమైన విషయమని అన్నారు. ప్రతి ఒక్కరికి చదువు ఎంత ముఖ్యమో, ఆటలు కూడా అంతే ముఖ్యమని చదువుతో పాటు ఆటలపై శ్రద్ధ చూపిస్తే శారీరకంగా, మానసికంగా సామర్థ్యాలను కలిగి ఉంటారని అన్నారు. ఉమెన్ ఖోఖో క్రీడాకారులకు ప్రతీక్ ఫౌండేషన్ తరఫున ట్రాక్ సూట్ కొనుగోలుకై రెండు లక్షల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రస్థాయిలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక టోర్నమెంట్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి ప్రకటించారు. మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఖేలో ఇండియా ఉమెన్ ఖోఖో జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడారు. ఇన్‌చార్జి ఆర్డిఓ శ్రీదేవి, డిఎస్పి శివరాంరెడ్డి, మాజీ జడ్పిటిసి లక్ష్మయ్య తదితరులు హాజరయ్యారు.

# డిఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన కొండలు

...మొదటి ప్రయత్నంలోనే డిఎస్సీ ఉద్యోగం
..పేదింటికి దక్కిన ప్రభుత్వ కొలువు
...అభినందించిన మిత్రులు,గ్రామస్తులు



**చింతపల్లి,9అక్టోబర్,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ 2024 ఫలితాల్లో చింతపల్లి మండలానికి చెందిన వింజమూరి కొండలు సత్తాచాటారు. పేదరికం ఆత్మవిశ్వాసం ముందు నిలవదని నిరూపించాడు. చింతపల్లి మండల పరిధిలోని వర్కాల గ్రామానికి చెందిన వింజమూరి యాదమ్మ ముత్తయ్య కుమారుడు డిఎస్సీ ఫలితాల్లో 16వ ర్యాంకుతో స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించారు. వ్యవసాయ కూలీ పనులు చేస్తూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పరీక్షకు సిద్ధం అయి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందని కొండలు తెలిపారు.తన విజయం వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం మిత్రల సహకారాన్ని మరువలేనని పేర్కొన్నారు. ఉన్నత చదువుల చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం గొప్ప విషయమని మిత్రులు,గ్రామస్తులు అభినందించి కొండలుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఊరిలో పూలకళ

మహిళల్లో లక్ష్మీకళ

సద్దుల బతుకమ్మ నేడే

గంగమ్మఒడికి బతుకమ్మ...!!





**నల్గొండ, అక్టోబర్ 09, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పట్టుగొమ్మగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాలలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత వైభవోపేతంగా జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అధికార యంత్రాంగం సద్దుల బతుకమ్మ నిర్వహణకు ఏర్పాటు చేశారు. ఇక ప్రతి ఊరిలోనూ పూల పండుగ సంబరాలు అంబరాన్ని తాకింది. రోడ్లన్నీ తంగేడు, గునుగు, కట్లపూలతో నిండిపోయాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సంబరాలు నేటితో సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ తెలంగాణ ఆడబిడ్డల అందరూ అత్యంత సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పువ్వులనే దేవతగా కొలిచే అరుదైన ఈ పండుగలో పేద, ధనిక తారతమ్యాలు లేకుండా, అన్ని వయసుల వారు పాల్గొంటారు. తంగేడు, గునుగు, కట్ల చేమంతి, బంతి, మల్లె, మొల్ల, మొగలి, సంపెంగ, కలువ, తామర వంటిపూలతో బంగారు బతుకమ్మను పేర్చి సాంప్రదాయబద్ధంగా గౌరమ్మను పూజిస్తారు. రాగిపళ్ళెంలో తంగేడు ఆకులు అమర్చి వాటిపై తంగేడు పూల కట్టలు పేర్చి మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ కలర్ ఫుల్‌గా బతుకమ్మను పేరుస్తారు.

**తెలంగాణా సంస్కృతి ప్రతిబింబిచే బతుకమ్మ తుది ఘట్టం**

పువ్వులతో చక్కగా బతుకమ్మను త్రికోణాకారంలో పేర్చి దానిపై పసుపు తో గౌరమ్మను తయారుచేసి పెడతారు. ఇలా తయారు చేసిన బతుకమ్మను దైవంగా పూజిస్తారు. సాయంత్ర సమయంలో అందరూ తమ బతుకమ్మలను తీసుకొని ఒక్కచోట చేరతారు. ఆడబిడ్డలు అందరూ అందంగా ముస్తాబై పట్టు చీరలు ధరించి గౌరమ్మను తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించే పాటలతో పూజిస్తారు. బంధువులు బయటివారు అన్న తేడా లేకుండా ప్రతి ఒక్క మహిళ సంతోషంగా ఒక చోట చేరిపండుగ జరుపుకుంటారు. బతుకమ్మలను మధ్యలో పెట్టి చుట్టూ చేరి పాటలు పాడుతూ, తిరుగుతూ బతుకమ్మను ఆరాధిస్తారు. అందరూ ఒకచోట చేరి ఆడిపాడి బతుకమ్మను గంగమ్మ చెంతకు చేరుస్తారు. ఆపై గౌరమ్మకు తయారుచేసిన నైవేద్యాన్ని ప్రసాదంగా అందరూ పంచుకుంటారు.

**ఊరూ వాడలో పూల కళ... మహిళలలో లక్ష్మీ కళ...**

అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆ గౌరమ్మను కోరుకుంటారు. రోడ్లు ఆలయాలు, చెరువులు అన్ని పూలతో కళకళలాడతాయి. ఈ ప్రకృతి సంబరాన్ని చూడడానికి ప్రతి ఒక్కరూ ఉత్సాహపడతారు. ముఖ్యంగా మహిళలు చేసే హంగామా అంతా ఇంతా కాదు. అత్యంత ఘనంగా, అట్టహాసంగా తెలంగాణ పండుగ బతుకమ్మను ఘనంగా నిర్వహించి గౌరమ్మను గంగమ్మ చెంతకు చేర్చే వేడుక నేటితో ముగియనుంది.

# క్రీడల్లో గ్రామీణ యువత ముందుండాలి

### చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా



**చిట్యాల రూరల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** క్రీడల్లో గ్రామీణ యువత ముందుండాలని ఎస్ఐ నకిరేకంటి ధర్మా అన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న వట్టిమర్తి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్‌ను విశ్రాంత ఉపాధ్యాయుడు రాఫెల్ ఆగ్రామ సర్పంచులు నర్రా మెహన్‌రెడ్డి, బుర్రి రవీందర్‌రెడ్డిలతో కలిసి బుధవారం ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి వారు కొద్దిసేపు బ్యాటింగ్ చేసి ఉత్సాహ పరిచారు. అనంతరం జరుగుతున్న క్రికెట్ పోటీలను ఎస్ఐ సందర్శించారు. నిర్వాహ కులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్‌లు ఎంతగానో దోహద పడుతా యన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలని, క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్ల నరేష్, మేడి కృష్ణయ్య, రాచకొండ శ్యాంసుందర్, చింతపల్లి కృష్ణయ్య, సాగర్ల సత్తయ్య, బూరుగు శ్రీనివాస్, నర్రా దేవేందర్‌రెడ్డి, బూరుగు రమేష్, నిర్వాహకులు నర్రా కిషోర్ రెడ్డి, బూరుగు శ్రీనివాస్, లెంకల భాస్కర్ రెడ్డి, బూరుగు సైదులు, చింతపల్లి వెంకన్న, నర్రా భిక్షంరెడ్డి, మేడి హరికృష్ణ, మేడి శ్రీను, బెల్లి సైదులు, మేడి రాజు, వీరస్వామి, నరేష్, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే 12 బెటాలియన్‌కు మంచి పేరు ఉంది

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం అన్నెపర్తి వద్ద ఉన్న 12వ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లో నిర్వహించిన ఇంటర్‌కాయి గేమ్స్ స్పోర్ట్స్ మీట్స్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీసులు 24 గంటలు ప్రజలను కాపాడే వారని అలాంటి పోలీసు ఉద్యోగులకు పోలీస్ శాఖకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. 12వ బెటాలియన్‌లో సిసి రహదారుల నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. అలాగే 12వ బెటాలియన్‌లోని పోలీసులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న డిఏ సరెండర్ వంటివి మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. 12వ బెటాలియన్‌కు సమీపంలో ఉన్న దేవాదాయ శాఖకు చెందిన 3 ఎకరాల స్థలంలో 25 కోట్ల రూపాయలతో పర్యాటక శాఖ ద్వారా హరిత హోటల్‌ను నిర్మించనున్నామని 12వ బెటాలియన్ ఉద్యోగులు చిన్న చిన్న ఫంక్షన్లు, వివాహాల వంటివి అందులో చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాక ఇటువైపున మహాత్మ గాంధీ యూనివర్సిటీకి నెల రోజుల్లో కొత్త వైస్ చాన్స్‌లర్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ రానున్నదని మహాత్మ గాంధీ యూనివర్సిటికి బడ్జెట్‌ను మౌలిక సదుపాయాలను కల్పించి పటిష్టం చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు నింపి బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టును పూర్తి చేస్తానని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన 3 రోజులుగా బెటాలియన్‌లో నిర్వహించిన కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ అథ్లెటిక్ పోటీలలో



గెలుపొందిన వారికి మంత్రి జ్ఞాపికలను అందజేశారు. 12వ బెటాలియన్ కమాండెంట్ సత్యశ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసి లక్ష్మయ్య, 12వ బెటాలియన్ పోలీస్ అధికారులు, డిఎస్పీ శివరాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఈ గేమ్స్ స్పోర్ట్స్ మీట్‌కు హాజరయ్యారు.

# పలువురి కుటుంబాలకు మాజీ జడ్పీటిసి బలరామ్ పరామర్శ

**కట్టంగూర్, అక్టోబర్ 9,ప్రభాతవార్త** మండలంలోని ముత్యాలమ్మగూడెంనకు చెందిన ఇరువురు మృతిచెందడంతో ఆయా కుటుంబాలను మాజీ జడ్పీటిసి తరాల బలరామ్ పరామర్శించారు. ముత్యాలమ్మగూడెంనకు చెందిన కాడింగు బాలనర్సింహ, గంజి సుభద్రలు మృతిచెందడంతో వారి మృతదేహాలపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# కమ్యూనిస్టులు మార్గదర్శకులు: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

కమ్యూనిస్టులు భావితరాలకు మార్గదర్శకులని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిఅన్నారు. మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో బణావత్ దీప్లా సంతాప సభలో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ కామ్రేడ్ దీప్లానాయక్ గ్రామంలో పేద ప్రజల హక్కుల కోసం, భూమి పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారనిపేర్కొన్నారు. గత పాలకులు అవలంభిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులందరి సమీకరించి వారి హక్కుల కోసం పోరాడినటువంటి గొప్ప వ్యక్తి అని అయన కొనియాడారు. అమరవీరుల అశయ సాధన కోసం నేటితరం ముందుకు రావాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీ నీడలో కార్మికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్,జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, పగిడోజు రామ్మూర్తి, బద్యానాయక్, హనుమానాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు దత్తునాయక్, మాజీ ఉపసర్పంచ్వెంకటేశ్వర్లు, మండల కమిటి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, వేణుధర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, శాఖ కార్యదర్శి కృష్ణ, సహాయకార్యదర్శిశ్రీను, రఘు తదితరులు పాల్గొన్నారు.

# దేవినవరాత్రులను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 9 ప్రభాతవార్త





దేవి నవరాత్రులు సందర్భంగా పట్టణంలోని నెహ్రూనగర్‌లో ఉన్న దుర్గమాత అలయంలో బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేవినవరాత్రులను ప్రజలు భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ప్రముఖ రైస్ మిల్లర్స్ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, నిర్వాహకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిగిలంబట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఈదులగూడెంలోని శ్రీదుర్గానాగలింగేశ్వర శ్రీసహిత అయ్యప్పస్వామి దేవాలయంలో స్వామి వారి గుడి ముందు ఈనెల 10న బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు బతుకమ్మ అర్గనైజర్ చిమట శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.అనంతరం దుర్గామాత వద్ద యూత్ కమిటి సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటి సభ్యులు లింగరాజుయాదవ్,బొడ్డు శివయాదవ్, గంధం శ్రావణ్‌యాదవ్, సాయియాదవ్, మనియాదవ్, శివ, సాయి, సాయికిరణ్‌యాదవ్, వెంకటేష్, చిమట శివయాదవ్‌తదితరులు పాల్గొన్నారు.

# కాన్షిరాంకి ఘన నివాళులు

మిర్యాలగూడ, అక్టోబర్ 9 ప్రభాతవార్త



మాన్యవర్ కాన్షిరాం 18వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడలోని వైజంక్షన్ వద్ద ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ రాజు మహనీయుల జీవితచరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ దళితులు వెనుకబడిన కులాల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తుల ముందు చూపునుభవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, కెవిపిఎస్ జిల్లా అద్యక్షులు రెమడాల పరుశురాములు, విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మారం శ్రీనివాస్, ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, ఎరుకలహక్కుల సంఘం నాయకులు వజ్జగిరి అంజయ్య, వివిధ సంఘాలనాయకులు ఈశ్వరాచారి, మురళీయాదవ్, గుండెబోయిన నాగేశ్వర్‌రావుయాదవ్, పోతుగంటి కాశీ, ద్దైద రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలోకెల్ల అన్నదానం మిన్న

### తీగల గిరిధర్‌రెడ్డి

నూతనకల్,9అక్టోబర్,ప్రభాతవార్త:



అన్ని దానాలలోకెల్ల అన్నదానం మిన్న అని తుంగతుర్తి మార్కెట్‌కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు .బుధవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో బజరంగ్‌దళ్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు పసుల రవియాదవ్,అనంతుల నాగలింగం,లింగాల గోపి, పసుల మల్లయ్య ,పిల్లలమర్రి మల్లయ్య, పసుల అవిలయ్య, శ్రీనివాస్‌రెడ్డి,ఉత్సవకమిటీ సభ్యులు పసుల వేణు, అనంతుల విక్రమ్, విజయ్,పిల్లలమర్రి సాయి,తదితరులు పాల్గొన్నారు.

## అవంతీపురంలో సామూహిక అక్షరాభ్యాసం

మిర్యాలగూడ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలో ఉన్న సరస్వతి దేవాలయంలో మూల నక్షత్రం సందర్భంగా బుధవారం సామూహిక అక్షరాభ్యాసాలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)-మాధవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. 200వందిపిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్‌బాబు, బొప్పన రామకోటేశ్వర్‌రావు, ఈఓ కాటూరి రామచంద్రప్రసాద్, జయశంకర్, రామ్మూర్తి, శ్రీనివాస్,గోవింద్‌రాజు, వెంకయ్య, నాగయ్య పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

## శ్రీ సరస్వతి మాత ఆలంకారంలో అమ్మవారి దర్శనం

రాజాపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :



దేవి శ్రీనవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం దుర్గామాత అమ్మవారు శ్రీ సరస్వతి మాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పిల్లలు, విద్యార్థులు, యువకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీ సరస్వతి మాత అలంకార విశిష్టతను తెలియజేశారు. సాయంత్రం ప్రత్యేక పూజలు జరిగాయి.

# రైతు రుణమాఫీపై నాన్చుడు ధోరణి తగదు

### -పరిణామాలను స్థానిక ఎన్నికల్లో ఎదుర్కొంటారు

### -గాంధీభవన్ దగ్గర నమిల రైతు కల్లూరి మల్లారెడ్డి హెచ్చరిక

రాజాపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :



ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాట తప్పి నాన్చుడు ధోరణి వ్యవహరిస్తుందని రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన రైతు కమల్లారెడ్డి తెలిపారు. గాంధీభవన్ దగ్గర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావుతో కార్యక్రమానికి వెళ్లి మంత్రితో తన ఆవేదన వెలిబుచ్చే సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తాను పచ్చి కాంగ్రెస్ వాదినని, గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ ఎజెంట్‌గా కూడా ఉన్నట్లు సంబంధిత గుర్తింపు కార్డును మీడియాకు చూపించి మాట్లాడారు. ఎన్నికల హామీ ప్రకారం 2 లక్షల రుణ మాఫీ, కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తించడం సబబు కాదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తనలాంటి బాధిత రైతుల ప్రభావం ఉంటుందని మల్లారెడ్డి హెచ్చరించారు. రాజాపేట మండలం నుండి తాను ఒక్కడిని బాధిత రైతుల తరుపున ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చినట్లు చెప్పారు.

## రాజాపేటలో ఎనిమిదవ రోజు సాంప్రదాయకంగా కొనసాగిన బతుకమ్మ



రాజాపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :

రాజాపేట మండలంలో ఎనిమిది రోజు బుధవారం బతుకమ్మ సంబరాలు సాంప్రదాయకంగా కొనసాగాయి. ఈ సందర్భంగా గురువారం సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోనున్నట్లు మహిళలు తెలిపారు. అందుకోసం ఆయా గ్రామల పంచాయతీ పరిధిలో ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

ఆడపిల్లలను పుట్టనిద్దాం.. పెరగనిద్దాం... ఎదగనిద్దాం అనే నినాదంతో బుధవారం సూర్యాపేట పట్టణంలోని ఒకటవ వార్డుకు దకుడలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి మాట్లాడుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు అని వయసుతో సంబంధం లేకుండా లైంగిక దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్న మృగాల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లల విషయంలో జోక్యం చేసుకోవాలంటే భయపడే విధంగా శిక్షలు ఉండాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను ప్రభుత్వం కఠినంగా అమలు చేయాలని




కోరారు. అప్పుడే దేశంలో నేరాలు, ఘోరాలు అదుపులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు పిండిగా నాగమణి, కోట సృజన, కొప్పుల రజిత, ఆవు దొడ్డి భాగ్యమ్మ, ఎల్గూరి లక్ష్మి, ఎల్లమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కుంకుమార్చన పూజలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

### అమ్మవారికి వెండి త్రిశూలాన్ని అందించిన

### బొలిశెట్టి సతీష్ భవాని దంపతులు

పెన్‌పహాడ్,9అక్టోబర్,ప్రభాతవార్త:

దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని లింగాల గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు ,పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ చేతులమీదుగా ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారికి బుధవారం వైభవంగా కుంకుమ పూజలు నిర్వహించారు.మహిళలు 300మందికి పైగా పాల్గొని కుంకుమార్చనలు చేశారు.గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామవాస్తవ్యులు బొలిశెట్టి సతీష్ భవాని దంపతులు 53వేల



విలువ చేసే వెండి త్రిశూలాన్ని అమ్మవారికి మొక్కుబడిగా స్థానిక అర్చకుడికి అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తి భావం వెల్లి విరిసిందని ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నల్లపు వెంకటేశ్వర్లు,కార్యదర్శి మామిడి అరవింద్, సలహాదారులు మామిడి శ్రీనివాస్, కోశాధికారి ఏసురాజు దుర్గయ్య, నూకల వెంకటేశ్వర్లు, పాల్వాయి ప్రభాకర్, మామిడి సతీష్,మాలధారణ స్వాములు, మహిళలు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం

పెన్‌పహాడ్,9అక్టోబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామ మంచినీటి సహాయకులకు మిషన్ భగీరథ,ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడీవో జంజనాల వెంకటేశ్వరరావు,ఆర్‌డబ్ల్యూఎస్ డిఈఈ పాండు మాట్లాడుతూ గ్రామాల్లో విధులు నిర్వహిస్తు మల్టీపర్పస్ సిబ్బంది గ్రామ మంచినీటి సహాయకులు గ్రామంలోని మంచినీటి మోటార్ల మైనర్ రిపేర్లపై అవగాహన కలిగిఉండాలని ,మేజర్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ శిక్షణ కార్యక్రమం 4 రోజులు నిర్వహిస్తుండగా, ప్రతి గ్రామ మంచినీటి సహాయకుడు సద్వినియోగం చేసుకొని సింగిల్‌ఫేస్, త్రీఫేస్ మోటార్ల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలని కోరారు.మొదటిరోజు



ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమం తిరిగి ఈ నెల 16,17,18 తేదీల్లో మూడురోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపివో దాసరి సంజీవయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్,ఇతర అధికారులు ,గ్రామ మంచినీటి సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

మోతె,9అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని నామవరం గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద బుధవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## డిపివో విచారణ

మోతె,9అక్టోబర్,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీలో అక్రమాలు జరిగాయని ఉప సర్పంచ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో బుధవారం మండల పరిధిలోని నామవరం గ్రామంలో డిపిఓ నారాయణరెడ్డి విచారణ చేపట్టారు. గ్రామపంచాయతీలో వార్డు మెంబర్లను పిలిచి వివరాలు తీసుకున్నారు. రికార్డులను పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు.విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని డిపివో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీవో ఆంజనేయులు,కార్యదర్శులు మౌనిక, శ్రావణ్‌కుమార్,ఉన్నారు.



## పురుషోత్తంరెడ్డికి నివాళి

మోతె,9అక్టోబర్,ప్రభాతవార్త:



రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి తండ్రి చిత్రపటానికి మాజి సర్పంచ్ కొర్ర తిరుపతి,కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునగంటి నాగరాజుగౌడ్, మోతె మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్, యూత్ నాయకులు పెరుగు సందీప్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

## ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులు


నూతనకల్,9అక్టోబర్,ప్రభాతవార్త:

గత నాలుగు రోజులనుండి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులు బుధవారం ముగిసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ అజయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు మంచినీటిని అందించే బాధ్యత గ్రామసహాయకులపైనే ఉందని వారికి సూచించారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలు ఉండకుండా వారికి శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీవోలు సునీత,స త్యనారాయణ,ఏఈలు ఉదయ్‌కుమార్,హకీం,సిబ్బంది ,తదిత రులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## దళితమోర్చా జిల్లా అధ్యక్షుడిగా నెమ్మాది నరేష్

పెన్‌పహాడ్,9అక్టోబర్,ప్రభాతవార్త:



సూర్యాపేట బిజెపి దళితమోర్చా అధ్యక్షుడిగా మండల పరిధిలోని అన ంతారం గ్రామానికి చెందిన నెమ్మాది నరేష్ బుధవారం ఎన్నికయ్యారు.ఈ ఎన్నికకు సంబంధించిన నియామక పత్రాన్ని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు చేతు లమీదుగా అందుకున్నారు.ఈ సంద ర్భంగా నరేష్ మాట్లాడుతూ ఎలాంటి రాజకీయ నేపథ్యంలేని కుటుంబ ంనుండి వచ్చి ఉన్నత విద్యను అ భ్యసించి రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి మేరకు సామాన్య కార్యకర్తగా వ చ్చిన తనపై నమ్మకంతో ప్రపంచంలోనే అత్యంత సభ్యత్వం కలిగిన బిజెపి పార్టీలో సూర్యాపేట దళితమోర్చా జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించి తన ఎన్నికకు సహకరించిన రాజకీయ గురువు మాజీ శాసన సభ్యులు ,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ,బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బిలి భాగ్యరెడ్డి,సంకినేని వరుణ్‌రావుకు ,రాష్ట్ర,జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను సంకినేని,రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లాలో పార్టీ అభివృద్ధికి తనవంతు పాత్ర పోషిస్తానని తెలియజేశారు.జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు బంధువులు,మిత్రులు, శ్రేయోభిలాషులు నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అన్నప్రసాద వితరణ

పెన్‌పహాడ్,9అక్టోబర్,ప్రభాతవార్త:



మండలంలోని ధూపహాడ్ గ్రామంలో దుర్గభవాని దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన దుం ర్గాదేవి మండపం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని బుధవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు,ఎస్ఐ పెరిక రవీందర్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నప్రసాద వితరణ చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని ,దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, మాజి జెడ్పీటీసి పిన్నమనేని కోటేశ్వర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, నాయకులు దొంగరి జనార్దన్, బొల్లపల్లి ఉదయ్,పెద్దపోలు సునీల్ గౌడ్,,గోపగాని సందీప్, గుగ్గిళ్ల శాంసన్, చింతమల్ల నవీన్, నన్నేపంగ కిరణ్, బిట్టు సోమయ్య, గోపగాని శ్రీనివాస్, బొలిశెట్టి సైదులు, ఆర్తి శ్రీనివాస్, ఆర్తి సతీష్, నిమ్మల కనకయ్య, మేకల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి

నూతనకల్,9అక్టోబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి బాలు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు.ప్రజలకు ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీవో సునీత, పంచాయతీ కార్యదర్శి శర్మ,వైద్య సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను యధావిధిగా రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి

ఆలేరు (ప్రభాతవార్త):

పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను రెవెన్యూ శాఖలోకి యధావిధిగా తీసుకోవాలని రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి విద్యార్హతలు, సీనియార్టీ ప్రామాణికంగా తీసుకోకుండా అందరిని యధావిధిగా రెవెన్యూ శాఖలో కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 10569 రెవెన్యూ గ్రామాలు ఉండగా పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులు 5567 మంది ఉన్నారు. వీరు పూర్తి అనుభవంతో రెవెన్యూ శాఖలో పని చేసి ఉన్నారు. అని పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులు అందరిని యధావిధిగా తీసుకొని మిగతా ఖాళీలలో అనుభవం కలిగిన



వీఆర్ఏలను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అజ్మత్ పాషా, ఆకుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వస్తున్న వేతనాలు కరువు

## -సీఐటీయు మండల కన్వీనర్ మంచాల మధు

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయు ఆధ్వర్యంలో పోచంపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల పంచాయతీ ఆఫీసర్‌కు కార్మికుల సమస్యల వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ.. పోచంపల్లి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుండి 6 నెలల వరకు వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతూ ఉన్నారని, ఇంకా రెండు రోజుల్లో దసరా పండుగ వస్తుండడంతో కార్మికుల్లో పెండింగ్ వేతనాలు రాక చేతిలో డబ్బులు లేక అనేక ఇబ్బందులకు గురవుతూన్నారని, దసరా పండుగ సమయం దగ్గరికి వచ్చింది చేతిలో రూపాయి కూడా లేకుండా పండుగ ఎలా చేసేదని కార్మికులు ఆవేదనలో ఉన్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి



గ్రామపంచాయతీ కార్మికులకు పండుగలోపు వేతనాలును చెల్లించి కార్మికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. పండుగలోపు కార్మికులకు వేతనాలు చెల్లించకుంటే దసరా రోజు విధులు నిర్వహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబు శ్రీను, స్వామి, శంకర్, జయమ్మ, శారద, కిష్టయ్య, దుర్గయ్య, మనిల, పద్మ, అమృత, సురేష్, కార్మికులు పాల్గొన్నారు.

# చేనేత మిత్ర థ్రిఫ్టు ఫండ్ నిధులు విడుదల

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

చేనేత మిత్ర షిఫ్ట్ ఫండ్ స్కీం సంబంధించిన చేనేత కార్మికులు వివిధ బ్యాంకులలో పొదుపు చేసుకున్న డబ్బులు ఆర్డివన్ ఆర్డిటు అమౌంట్ కలిపి మొత్తం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రూ.27,77,68,800 చెక్కులను పోచంపల్లి బ్యాంక్ కెనరా బ్యాంక్, ఎస్బిఐ బ్యాంక్, ఎపిజి బ్యాంక్ సంబంధించి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. గతంలో చేనేత కార్మికులందరూ వివిధ బ్యాంకులలో వ్యక్తిగత రుణాలు తీసుకున్నప్పటికీ ఏ రుణాలు గాని వడ్డీ గాని కట్టకుండా చేనేత పొదుపు సంబంధించిన డబ్బులు పూర్తిగా ఇవ్వాలని రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమీషనర్ శైలజ రామన్ బ్యాంకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, చేనేత టై అండ్ డే అధ్యక్షులు భారత లవ కుమార్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు



అంకం పాండు, చేనేత ఉత్పత్తుదారుల సంఘం అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, కార్మిక సంఘం ఉపాధ్యక్షులు భారత భూషణ్, సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, పొట్టబత్తిని వేణు, మంగళపల్లి రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం

## బంగారం ఇవ్వాలని బీఆర్ఎస్ నిరసన

### -రసబసగా మారిన చెక్కుల పంపిణీ

### -అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు రావి భద్ర రెడ్డి గార్డెన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరు కాగా ఆయనను అడ్డుకోని, నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసి భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్లే కార్డులతో ప్రదర్శన చేశారు. అరెస్ట్ అయిన వారిలో పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మహిళా నాయకురాలు పద్మ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

పట్టణం కేంద్రంలోని రావి భద్రారెడ్డి గార్డెన్స్‌లో బుధవారం స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ, మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు.

## -పరామర్శ

భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బిస్కుంట్ల సత్యనారాయణ అన్న గణేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి వార్త

# డిసెంబర్‌లోగా రాజాపేటకు సాగునీరు ఇవ్వకపోతే రైతు ఉద్యమం

## -సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి

రాజాపేట, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):



గత ప్రభుత్వం ఎక్కువ శాతం పూర్తిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు నుండి రాజాపేట, ఆలేరు మండలాలకు డిసెంబర్‌లోగా సాగునీరు అందివ్వకపోతే రైతు ఉద్యమం చేపడతామని రైతు, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం రాజాపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రాజాపేటకు కాల్వల ద్వారా నీరందించేందుకు తట్టెడు మట్టికూడా తీయలేదని, సమయాన్ని వృధా చేయకుండా సాగునీరు అందించాలన్నారు. జగదేవపూర్ నుండి మంజూరి అయిన రాజాపేట భూసేకరణ పనులు గత ప్రభుత్వం చేపట్టి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం జరిగిందని, కాల్వల తవ్వకం సగం పూర్తి చేయడం జరిగిందన్నారు. పది కిలో మీటర్లు కాల్వ త్రవ్వితే రాజాపేట మండలం సస్యశ్యామలం అవుతుందని, దీనికి సంబం ధించినటువంటి పుట్టగూడెం కొండ్రెడ్డి చెరు వు,పా ముకుం ట,మల్లగూడెం,జాల సింగారం రైతులందరికీ భూ సేకరణ డబ్బులు వచ్చినట్లు వివరించారు. కాంట్రాక్టర్ సగం వరకు కాలువల తవ్వకాలు చేపట్టినట్లు, వెంటనే ప్రభుత్వం పనులు పూర్తిచేసి డిసెంబర్‌లోగా నీళ్లు ఇవ్వాలని కోరారు. లేకపోతే రైతు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కర్ల కరుణాకర్‌రెడ్డి, కవిత కరుణాకర్,మూడవ దేవి రాములు, ఠాకూర్ ధర్మేందర్ సింగ్, జూకంటి మమతా బాలస్వామి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఎడ్ల నరేష్‌రెడ్డి, రాపోలు కవిత, బూరుగు నర్సి రెడ్డి, రాపోలు రామచంద్రారెడ్డి, నర్సాపురం మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కానుగు పోచయ్య మరణం తీరని లోటు

## -భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):



తెలంగాణ ఉద్యమకారుడు గౌస కొండ మాజీ సర్పంచ్ కానుగు పోచయ్య మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించడం జరి గింది. వారి యొక్క మృతదేహాన్ని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మృతదేహాన్నికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, కోట మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్‌గా నేమిల అంజిరెడ్డి

ఆలేరు (ప్రభాతవార్త):

ఆలేరు మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఇటీవల తహసిల్దార్ విధులు నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా సూపర్ ఇండెంట్ పదోన్నతిపై బదిలీ కావడంతో బుధవారం ఆలేరు నూతన తహసిల్దార్‌గా నేమిల అంజిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఘనంగా శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు తెలుపుతూ ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణచంద్రరావు, సీనియర్ అసిస్టెంట్ అశోక్, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, ధరణి ఆపరేటర్ ప్రణయ, సాయి తేజ, కార్తీక్, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అర్హులకు డబుల్ బెడ్ రూం ఇల్లు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అర్హులందరికీ త్వరలోనే డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేస్తారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో ఐఎన్‌టియుసి అనుబంధ వెట్టి వేండర్స్ ఫ్రూట్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ సూచన మేరకు యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ వెట్టి వేండర్స్ ఫ్రూట్ యూనియన్ సభ్యుల సమస్యలు మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. ఫణిగిరి గుట్ట దగ్గర ఉన్న ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు మంజూరు చేయిస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము, మేళ్లచెరువు ముక్కంటి, గౌని లింగరాజు, బాణోతు వెంకటేశ్వర్లు, షేక్ ఉస్మాన్, లక్క వెంకన్న, మద్దం నాగమ్మ, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలి

### - పిహెచ్‌సిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి
### - డిఎంహెచ్‌ఓ కోటాచలం

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 9 ప్రభాతవార్త

లింగగిరి ఆరోగ్యకేంద్రంలోని సిబ్బంది సమయ పాలన పాటించాలని డిఎంహెచ్‌ఓ కోటాచలం అన్నారు. హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో కోటాచలం మాట్లాడుతూ ఇన్టిట్యూషన్ డెలివరీస్ చేయాలని, అవసరమైన చోట మందుల జాబితాను తయారు చేసి రిజిస్ట్రేషన్‌లో పొందుపరచాలన్నారు. పిహెచ్‌సిలోని వివిధ రకాల రికార్డులను, రిజిస్టర్లను ఈ సందర్భంగా తనిఖీ చేశారు. ఆరోగ్య సిబ్బంది సమయపాలన క్రమ తప్పకుండా పాటించాలని లేనిచో శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి



అవసరమైన చికిత్సలు అందించాలని, సాధారణ కాన్పులను ప్రోత్సహించి ప్రజలకు సాధారణ కాన్పులపై అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఓపి రూం, ఇంజక్షన్ రూం చుట్టూ ఉన్న పరిసరాల శుభ్రతను పాటించాలని, రోగులకు తాగునీటి వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి, జిల్లా డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా స్టాటిస్టిక్స్ ఆఫీసర్ వీరయ్య, సిబ్బంది తదితరులున్నారు.

# శ్రీసరస్వతి దేవి అలంకారంతో అభిషేకములు, అర్చనలు

మేళ్లచెరువు అక్టోబర్ 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం దసరా నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీసరస్వతిదేవి అలంకారంతో శ్రీదుర్గాదేవి విశేష పూజలు అందుకున్నారు. సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణవ ర్మార్తిశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాథుని



రంగభట్టరాచార్యులు, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవశివాచార్య, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నేరేడుచర్ల అక్టోబర్ 9 ప్రభాతవార్త

దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నేరేడుచర్లలోని శివాలయంలో 7వరోజు బుధవారం అమ్మవారిని సరస్వతిదేవిగా అలంకరించారు. ఆలయ పూజారిఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. భక్తులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు.



## కన్నుల పండువగా వెన్న ముద్దల బతుకమ్మ ఉత్సవ సంబరాలు

మేళ్లచెరువు అక్టోబర్ 9 ప్రభాతవార్త



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో, గ్రామపంచాయితీ ఆవరణలో, శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో, శ్రీనగర్ కాలనీలో, సువర్ణ కాలనీలో, ప్రియానగర్ కాలనీలో, మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం వెన్న ముద్దల బతుకమ్మ ఉత్సవ సంబరాలు కన్నుల పండువగా జరిగాయి. నువ్వులు, బెల్లం, నెయ్యితో తయారు చేసిన ప్రసాదములను బతుకమ్మ తల్లికి ఆరగింపుచేసి మహిళలందరికీ పంపిణీ చేశారు. స్థానిక చెరువుల్లో శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది మహిళలు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మాతంగి ప్రభాకర్‌రావు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త



హైద్రాబాద్‌లో జరిగిన ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ సమావేశంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా రెండవసారిమాతంగి ప్రభాకర్‌రావు ఎన్నికయ్యారు. మాతంగి ప్రభాకర్‌రావు హుజూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా మాతంగి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా రెండవసారి ఎన్నిక కావడానికి సహకరించిన పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం మండల, జిల్లా, రాష్ట్ర, సీనియర్, మాజీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన సహకారం అందిస్తానని తెలిపారు.

## ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నవీన్‌కుమార్

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బరిగెల నవీన్‌కుమార్, తండ్రి బాబూరావు మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. నవీన్‌కుమార్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ టిఎస్‌ఎస్పీ, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, డీఎస్సీ ఉద్యోగుల కోసం పరీక్షలు రాశాడు. ఇందులో మొదటగా టిఎస్‌ఎస్పీ కానిస్టేబుల్‌గా ఉద్యోగానికి ఎంపిక తర్వాత ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జిటిగా ఉద్యోగానికి ఎంపికయ్యాడు. నవీన్‌కుమార్ ఈ మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడంపై తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## నలమాద పురుషోత్తంరెడ్డి జ్ఞాపకార్థం అన్నదానం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని సీతారామనగర్ రామాలయం వద్ద దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద అమ్మవారికి కుంకుమపూజ, చండీయాగం నిర్వహించారు. బుధవారం సరస్వతి దేవి రూపంలో ఉన్న అమ్మవారిని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తంరెడ్డి పేరు మీద ఆయన జ్ఞాపకార్థంఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కస్తాల శ్రావణ్, జక్కుల మల్లయ్య, అట్లూరి హరిబాబు, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కమిటి సభ్యులు వార్డు సభ్యులు, మహిళ భక్తులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

తుంగతుర్తి 09 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తిలోనే ఏర్పాటు చేయాలంటూ తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యులు తడకమల్ల రవికుమార్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తుంగతుర్తికి మంజూరైన వ్యవసాయ మార్కెట్ యార్డును తిరుమలగిరికి తరలించారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తిరుమలగిరి మండలం తొండ గ్రామం తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ స్పందించి ఈ నెల 11న తొండ తిరుమలగిరిలో జరగనున్న శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలతో



నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు గోపగాని శ్రీను, బొంకూరి మధు, బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేష్, వెంకన్న, నాగమల్లు, మల్లికార్జున్, చింతకుంట్ల సురేష్, భానుప్రకాష్, మధు, సాయికుమార్, శ్రీకాంత్, సతీష్, ప్రవీణ్, శ్రీను, గోపి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా కాన్షీరాం వర్ధంతి

తుంగతుర్తి 09 ప్రభాతవార్త

తుంగతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు కొండగడుపుల నవీన్ మాట్లాడుతూ భారతదేశంలో ఆనాదిగా జరిగిన సాంఘిక అసమానతలు, అంటరానితనం కుల పీడన పేదరికంతో ప్రజలు హింసించబడుతున్న తరుణంలో బానిస సంకెళ్ల విముక్తి నుండి అక్షరాస్యత వైపు నడిపిన మహాత్మ జ్యోతిరావు పూలే చత్రపతి సాహు మహరాజ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నారాయణ గురు చేసినటువంటి ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని మహాత్ముల బాటలో నడిచిన గొప్ప నాయకుడు కాన్షీరాం అని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బహుజన రాజ్యాధికారం కోసం సైకిల్ యాత్ర చేస్తూ ఉపాధ్యాయులను మేధావులను యువకులను కలుస్తూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజన



రాజ్యాధికారాన్ని సాధించినటువంటి పితామహులు కాన్షీరాం అని ఆయన అన్నారు. కాన్షీరాంను ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొండగడుపుల ప్రశాంత్, మల్లెపాక రవిందర్, మిట్టగడుపుల రవి, తడకమళ్ల వెంకన్న, కత్తుల నరేష్, బొంకూరు శీను, కొండగడుపుల శ్రీకాంత్, సాయికిరణ్, మహేష్, పెద్దబోయిన అజయ్, తడకమల్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మార్కెట్‌కు పండుగ సెలవులు

తిరుమలగిరి 09 ప్రభాతవార్త

తిరుమలగిరి మార్కెట్‌కు వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు వచ్చాయని రైతు సోదరులు మార్కెట్‌కు ఎవరు దాన్యం తీసుక రావద్దని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తేది 10న గురువారం రోజు దుర్గాష్టమి (సద్దుల బతుకమ్మ) సెలవు. తేది 11న శుక్రవారం మహా నవమి సందర్భంగా సెలవు. తేది 12న శనివారం రోజు దసరా పండుగ సందర్భంగా సెలవు.



తేది 13న ఆదివారం రోజు వారాంతపు సెలవు. వరుసగా నాలుగు రోజులు మార్కెట్ యార్డుకు సెలవులు ఉన్నందున మార్కెట్ యార్డు గేటు తీయబడదని సెలవు రోజులలో రైతు సోదరులు మార్కెట్ యార్డుకు ఏలాంటి సరుకులు తీసుకరాకుండా చూసుకునే బాధ్యత ప్రతి కమిషన్ దారునిపై ఉందని తెలిపారు. ఒకవేళ సరుకులు తెచ్చినచో అట్టి రైతుకు, సరుకులకు ఆ యొక్క కమిషన్ దారుడే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి సబ్బులు నూనెల పంపిణీ

నాగారం 09 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి. డి.కొత్తపల్లి గ్రామపంచాయతీల సిబ్బందికి బుధవారం సబ్బులు, నూనెలను ఎంపిటిఓ మారయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి నెలకు సరిపడా బట్టల సబ్బులు, స్నానం సబ్బులు వంట నూనెలను ప్రతి నెలా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బతుకమ్మ పూల విక్రయాలు

తిరుమలగిరి 09 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బతుకమ్మ పేర్చడానికి మహిళలు అధిక సంఖ్యలో బంతి, చామంతి, వివిధ రకాల పూలను కొనుగోలు చేశారు. గ్రామాలలో తంగేడు పువ్వు సరిగా దొరకనందున బంతి చామంతి వివిధ రకాల పూలను కొనుగోలు చేసి తీసుకెళ్లారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన డిఎస్సీ ఎంపిక ఉపాధ్యాయులు

తిరుమలగిరి 09 ప్రభాతవార్త



డిఎస్సీ 2024 రిక్రూట్‌మెంట్‌లో ఎంపికైన తుంగతుర్తి నియోజకవర్గస్థాయి ఉపాధ్యాయులు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకోవడానికి బుధవారం తిరుమలగిరి మండల కేంద్రం నుండి బస్సులో ఉపాధ్యాయులు బయలుదేరి వెళ్లారు. మండల నాయబ్ తహసీల్దార్ జాన్ మహ్మద్, తిరుమలగిరి మండల విద్యాధికారి శాంతయ్య, నాగారం మండల విద్యాధికారి వాసం ప్రభాకర్, ఇన్‌చార్జిలుగా ఉండి తీసుకెళ్లారు.

## దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



నాగారం 09 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నాగారం ఎస్ఐ ఐలయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో గ్రామస్తులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మాట్లాడుతూ పండగ సమయాలలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

తిరుమలగిరి 09 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ చెల్లించిన ప్లాట్లను జిల్లా అదనపు కలెక్టర్ బి.లత బుధవారం పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దార్ హరిప్రసాద్, మున్సిపాలిటీ కమిషనర్ బుచ్చిబాబు, ఆర్ఐ సూర్జిత్‌రెడ్డి, మగ్దూం బాబా, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## డాక్టరేట్ అందుకున్న వందన

తిరుమలగిరి 09 ప్రభాతవార్త

నాగారం మండల కేంద్రానికి చెందిన కందుకూరి లక్ష్మయ్య-సుకన్య దంపతుల కుమార్తె కందుకూరి వందన ఏ స్టడి ఆన్ వర్క్ లైఫ్ బ్యాలెన్స్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై డాక్టరేట్ పొందారు. డాక్టరేట్ పట్టాను మహాత్మ గాంధీ విశ్వ విద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్యజీ ఉపేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. డాక్టరేట్ అందుకున్న వందనకు పలువురు అభినందనలు తెలిపారు.



## అన్నదానం మహాదానం

నాగారం 09 ప్రభాతవార్త

అన్నదానం మహాదానం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల





నార్కట్‌పల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండలమంతటా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన కనదుర్గ అమ్మవారి మండపంలో వైభవంగా నవరాత్రి ఉత్సవాలను కమిటి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. బుధవారం సరస్వతీదేవి అలంకారంలో దర్శన మిచ్చిన అమ్మవారిని స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షింగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అమ్మవారిని భక్తులు దర్శించి పారయణములు, కీర్తనలు, భజనలతో కొలుచుకున్నారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. కమిటి సభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం మరియు దాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, దూదిమెట్ల సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, బండ సాగర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, రాధారపు భిక్షపతి విజయలక్ష్మి, వడ్డెగోని నర్సింహ్మా, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, వేముల నర్సింహ్మా, మట్టిపల్లి శ్రీను, దోపసాటి ప్రసాద్, ప్రజ్ఞాపురం రాములు, రాచకొండ నర్సింహ్మాచారి, మట్టిపల్లి రాజు, చల్లా వాసుదేవ్, ఐతరాజు యాదయ్య, జెరిపోతుల భరత్, రేగట్టె నవీన్ రెడ్డి, దూదిమెట్ల వెంకన్న స్రవంతి, కమిటి సభ్యులు, భవాని మాలాధరులు, స్థానిక మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిడుగు పడి 12 మేకలు మృతి

- మూసీ నదిలో మరో 4 గల్లంతు
- సుమారు రూ. 2.50 లక్షలు నష్టం
- మనుషులకు తప్పిన పెను ప్రమాదం

**నేరేడుచర్ల అక్టోబర్ 9 ప్రభాతవార్త**



పిడుగు పడి 12 మేకలు మృతి చెందగా, మరో 4 మూసీ నదిలో గల్లంతై సుమారు రూ. 2.50 లక్షల నష్టం జరిగిన ఘటన బుధవారం నేరేడుచర్ల మండలంలో నిముసి ఒడ్డుతండాలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం పులగంబండ గ్రామ పంచాయితీ పరిధిలోని ముసొడ్డుతండాకు చెందిన బాణోతు బాలు, బాణోతు హేమ్లు, బాణోతు సైదాలు పొలం దగ్గర మేకలను మేపేందుకు వెళ్లగా బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో మేకలు సమీపంలోని చెట్టు కిందకు చేరుకున్నాయి. ఆ సమయంలో ఆ చెట్టుపై పిడుగుపడటంతో వాటి కింద ఉన్న 27 మేకలగుంపులో బాణోతు బాలుకు చెందిన 10 మేకలు, హేమ్లు, సైదాకు చెందిన చొరొక మేక మృతి చెందాయి. మరో 4 మేకలు పక్కనే ప్రవహిస్తున్న మూసీనదిలో కొట్టుకుపోయాయి. ఆ సమయం లో ఈ ముగ్గురు చెట్టుకు సమీపంలో వర్షానికి తడవకుండా పట్టాలు కప్పుకొని నిలబడి ఉండటంతో వీరికి విద్యుత్ షాక్ తగిలినట్లుగా అనిపించిందని, కానీ ఎటువంటి ప్రమాదం సంభవించలేదని తెలిపారు. సుమారు రూ. 2.50 లక్షల విలువ గల మేకలు మృతి చెందాయని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# ఘనంగా నవ దుర్గ హోమం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



కోరిన కోరికలు తీర్చి సకల ఐశ్వర్యాలను కలిగించే శ్రీశ్రీ కనకదుర్గా మాతకు ప్రీతికరమైన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలోని వాసవీ భవనంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కడు భక్తి శ్రద్ధలతో ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్నారు. నవరాత్రులు నవాలంకారాలలో దర్శనమిచ్చే అమ్మవారు బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించి తరించారు. చిన్నారులకు, పెద్దలకు విద్యా వ్యాపారాదులలో ముఖ్యమైన జ్ఞానప్రదాయినిని పరిపరివిధాలుగా కొలిచి అమ్మవారి కృపా కటాక్షములు ఆర్యవైశ్యులు అందరికీ లభించేలా చూడాలని భక్తులు వేడుకున్నారు. పుస్తకాలను పెన్నులను అమ్మవారి సన్నిధిలో ఉంచి పూజించి చిన్నారులకు పంపిణీ చేశారు. ఉదయం ప్రాత:కాల పూజాకార్యక్రమాలను నిర్వహించిన అనంతరం వేదపండితుల వేద మంత్రోఛ్చరణల మధ్య మహిమాన్వితమైన నవదుర్గా హోమాన్ని నిర్వహించారు. హోమక్రతువులను ఒక్కొక్కటిగా వివరిస్తూ భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వంలో తెలియాడే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. దంపతులు హోమక్రతువులలో పాల్గొని పూజాది కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో అర్చకుల సూచనలను పాటిస్తూ నిర్వహించారు. అనంతరం దాతలు చల్లా సతీష్, పసునూరి దయాకర్, పసునూరి రవీందర్‌ల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఆర్యవైశ్యులంతా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించి పూజించి మొక్కులు తీర్చుకున్నారు.

# సరస్వతీ దేవి అలంకరణలో దుర్గాదేవి

చిట్యాల రూరల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:



దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారు బుధవారం చదువుల తల్లి శ్రీసరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు వితరణచేశారు. చిన్నారులకు మంచి విద్యాబుద్ధులు సిద్ధించాలని, అమ్మవారి కృపాకటాక్షాలు, ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యురాలు ముద్దసాని నీతవెంకట రమణారెడ్డి, కందిమల్ల జోగారెడ్డి, నర్సింహరెడ్డి, ఆనగంటి సైదులు, నారాయణ, మధుసూదన్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మాధవ సేవ చేయాలి

నడిగూడెం, అక్టోబర్9, ప్రభాతవార్త :



ధాన్యంతో పాటు మాధవ సేవ చేయాలని సీనియర్ పిరమిడ్ మాస్టర్ చుక్క మధు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత ధాన్య శిక్షణలో ఆయన మాట్లాడారు. బ్రహ్మర్షి పతా మహా పత్రిజీ స్థాపించిన పిరమిడ్ సొసైటీ ఎంతోమంది మాస్టర్‌లను తయారు చేసి ప్రపంచ వ్యాప్తంగా ధ్యానాన్ని బోధించేందుకు తోడ్పడిందని అన్నారు. మాస్టర్‌ల కృషి ఎనలేనిదన్నారు. ధాన్యమంటే శ్వాస మీద ద్యాస ఆరోగ్య లాభం, మానసిక వికాసం, బుద్ధిబలం, ఆత్మబలం, ద్యానంతో సిద్ధిస్తాయని అన్నారు. విద్యార్థి దశ నుంచే ధాన్యం చేయడంతో ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి పెంపొందుతుందని అన్నారు. ద్యానంతో తలనొప్పి, క్యాన్సర్ తదితర రుగ్మతలను పోగొట్టుకోవచ్చునని అన్నారు. 50 మందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు రేపాల పురుషోత్తం, రమణరావు, నగేష్, మాస్టర్‌లు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, ఉపేందర్, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, బాలాజీనాయక్, అప్పారావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బందికి నూతన దుస్తుల పంపిణీ

రామన్నపేట, అక్టోబరు9 ప్రభాతవార్త



మండలంలోని వెల్లంకి గ్రామపంచాయితీ సిబ్బందికి ఇడెం స్వరూప స్మారక సేవాసంస్థ ఆద్వర్యంలో ఇడెం శ్రీనివాస్‌రాధా దంపతులు విజయదశమి సందర్భంగా బుదవారం నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.పి.వో ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. ఇడెం శ్రీనివాస్ తను ఏర్పాటు చేసిన సంస్ద ద్వారా ప్రతీ సంవత్సరం గ్రామపంచాయితీ సిబ్బందికి, పారిశుద్ద్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచి తాళ్ళపల్లి సత్తిరెడ్డి, మాజీ ఉపసర్పంచి రవ్వ అనసూర్య, గంజి రంగయ్య, అంకం పాండు తదితరులు పాల్గొన్నారు.

# పజలను చైతన్య పరచడంలో విలేకరుల పాత్ర కీలకం: కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్

చిట్యాల, అక్టోబర్ 09, ప్రభాతవార్త:

ప్రస్తుత ఆధునిక సమాజంలో విలేకరుల పాత్ర కీలకం అని తెలంగాణ మలిదశ ఉద్యమనేత కూనూరు సంజయ్‌దాస్ సాత్విక దంపతులు అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని బుధవారం ఆయన నివాసంలో వివిధ పత్రికలకు చెందిన విలేకరులకు కూనూరు సంజయ్‌దాస్ సాత్విక దంపతులు శాలువాల, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ప్రజలను చైతన్య పరచడంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వార్తల ద్వారా ప్రభుత్వం , అధికారుల ప్రజా ప్రతినిధుల దృష్టిక తీసుకెళ్ళి పరిష్కారం చూపడంలో కీలకంగా విలేకరులు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం, విలేకరులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని ప్రభుత్వం పథకాలు ఎటువంటి నిబంధనలు లేకుండా విలేకరులకు ఇవ్వాలని, సీనియర్ జర్నలిస్టులకు నెలకు పదివేలు పెన్షన్ ఇవ్వాలనిన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల విలేకరులతోపాటు ఉయ్యాల రాజుగౌడ్, పురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎస్ఆర్ నిధులు రూ. 1.50 కోట్లు మంజూరు

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

జిల్లాలో పవర్ గ్రిడ్ ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిట (సిఎస్ఆర్) ఫండ్స్ కింద 1.50 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఒప్పంద పత్రాలపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అలాగే పవర్ గ్రిడ్ సియండి అరుణ్ కుమార్ సంతకాలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నిధులతో జిల్లాలో అంగన్వాడీ భవనాలు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలో అదనపు



తరగతి గదులు నిర్మించుటకు ఉపయోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్. కిషన్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం, డిప్యూటీ సిఎంను కలిసిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసినందుకు హైదరాబాద్‌లోని సిఎం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే మందుల సామెల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగని విధ్వంసం ఆపని యంత్రాంగం

**మెదటి పేజీ తరువాయి**

. మూముళ్లకు మరిగిన అధికారులు అక్రమంగా తరలిపోతున్న ఖనిజ సంపదను కాపాడకుండా కాలు తీసి కార్యాలయం నుంచి అడుగు బయట పెట్టకపోయినా జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవంగా భూధాన్‌పోచంపల్లి, బొమ్మలరామారం, తుర్కపల్లి, చౌటుప్పల్, తదితర మండలాల్లో క్వారీ నిర్వహకులు నిబంధనలను తుంగలో తొక్కుతూ విధ్వంసం సృష్టిస్తూ గుట్టలను వలిచి వేస్తున్నారు. బొమ్మలరామారం మండలంలో పెద్ద పర్వతాపురం, రామలింగంపల్లి, మర్యాల, యారారం, బొమ్మలరామారం మండల కేంద్రాల్లో క్రషర్‌ల నిర్వహకుల ఆగడాలు రోజురోజుకు శృతిమించుతున్నారు. దీంతో క్వారీలకు సమీపంలో గల ప్రజానీకం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. దొడ్డిదారిన పేలుడు పదార్ధాలను దిగుమతి చేసుకుంటూ విధ్వంసం సృష్టిస్తూ మైనింగ్ సంపదను రెండు చేతులా దోచుస్తున్నా ఈ గ్రామాల్లో క్వారీలో నిర్వహించే అక్రమార్కులపై కొరడా ఝులిపించే సాహసం చేయకపోవడం వెనుక సంబంధిత అధికారులపై అనేక ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇదిలా ఉండగా ... క్రషర్‌ల నిర్వహణలో రాద్దు తేలిన బొమ్మలరామారం మండలానికి చెందిన ఒక వ్యాపారి జిల్లా శాఖ అధికారులను తన పలుకుబడినిఉపయోగించి క్వారీల వైపు రాకుండా అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సాక్షాత్తు బొమ్మలరామారం మండలంలో సుమారుగా 50 క్వారీలు కొనసాగుతున్నట్లు సంబంధిత అదికారుల వద్ద ఉన్న గణంకాలు వెల్లడిస్తున్నప్పటికి ఎక్కడైతే నిబంధనలను విస్మరిస్తూ అడ్డగోలుగా క్రషర్ తవ్వకాలు జరుపుతున్నారని సాక్షాత్తు పరిసర గ్రామాల ప్రజలు ఏ క్వారీ నుంచి అపాయం చోటుచేసుకుంటుందో .. నిబందనలను విస్మరిస్తున్న క్వారీల వివరాలతో పాటు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేసినా చెత్తబుట్టల పాలు చేస్తున్నారే తప్ప వచ్చిన ఆరోపణలపై కనీస విచారణ చేసిన దాఖలాలు లేకుండా పోయాయని ఫిర్యాదు చేసిన బాధితులు ప్రభాతవార్తతో వాపోతున్నారు. ఇదిలా ఉండగా పోచంపల్లి మండలంలో సైతం రోజు రోజుకు క్రషర్ నిర్వహకులు నిబంధనలను తుంగల్లో తొక్కుతూ పరిమితిని మించిన టిప్పర్‌లతో అధికారుల కన్నుసన్నల్లోనే కంకర, రవాణా చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రతి రోజు వందల కొద్ది టిప్పర్ల ద్వారా బొమ్మలరామారం, చౌటుప్పల్, పోచంపల్లి మండలాల నుంచి కంకరను బాహటంగానే రవాణా చేస్తూ రాయల్టీని ఎగ్గొడుతున్నారనే సమాచారం తెలిసి ఉన్నా నియంత్రణ చేయాల్సిన అదికారులు ఎక్కడా నిబంధనలను విస్మరిస్తున్నట్లు తన దృష్టికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు రాలేదంటూనే మొక్కుబడి జరిమానాలు విదిస్తూ కాలం గడుపుతున్నారు. ప్రభుత్వం అక్రమ క్వారీలపై బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా కొరడా ఝులిపించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా, ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు అక్రమ క్వారీల నిర్వాకంతో తమ జీవితాలు రోడ్డున పడుతున్నాయని లిఖిత పూర్వకంగా విన్నవించుకున్నా వాటిని నిరోధించాల్సిన అధికార యంత్రాంగం అడుగులు తీసి కార్యాలయం బయట పెట్టిన దాఖలాలు లేకపోయినా జిల్లా కలెక్టర్‌కు మాత్రం తప్పుడు గణాంకాలు చేరవేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు. రాజధానికి సమీపంలోనే యాదాద్రి జిల్లా ఉండడంతో క్రషర్ నిర్వహకులు ఈ జిల్లాలో ఉన్న ఖనిజ సంపదపై దృష్టి సారించి నిబంధనలను గాలికి వదిలేస్తూ గుట్టలను అడ్డగోలుగా తొలిచేస్తూ అక్రమంగా దోచుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారు. క్రషర్‌ల నిర్వహణలో ఆరి తేరిన బొమ్మలరామారం మండలానికి చెందిన ఒక క్వారీ నిర్వహకులు జిల్లా అధికారులు క్రషర్‌ల, క్వారీల జోలికి రాకుండా నిరోధిస్తానని క్రషర్ నిర్వహకుల వద్ద వేలాది రూపాయలను వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. వసూలు చేసుకుంటున్న చిట్టా ఇటీవల అక్రమంగా ఖనిజ సంపదను దోచుకుంటున్న కీలక శాఖ అధికారులకు చేరింది. నిత్యం బాంబుల మోతలు దద్దరిల్లుతున్న వాటిని నిరోధించడానికి బొమ్మలరామారం మండలంలో అడుగు పెట్టే అధికారి అడ్రస్సు లేకపోవడంతో జిల్లా అధికార యంత్రాంగంపై విసిగి వేసారిన బొమ్మలరామారం మండలంలోని పెద్దపర్వతాపురం, రామలింగంపల్లి, మరియాల, పేరారం గ్రామాల స్థానికులు, మానవ హక్కుల కమీషన్‌తో పాటు లోకాయుక్తకు ఫిర్యాదులు చేసి తమ గోడును విన్నవించుకున్నారు. అయినా అక్రమంగా మైనింగ్‌ను అడ్డగోలుగా దోచుకుంటూ రాయల్టీని ఎగవేస్తున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించాల్సిన జిల్లా స్థాయి అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయడానికి వెనుకంజ వేస్తున్నారంటే అక్రమార్కుల నుంచి ఎంత మొత్తంలో అమ్యామ్యాలు అందుకున్నారోనని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం

### -అధికారులు రైతులకు ఇబ్బంది కలగకుండా సమన్వయంతో పనిచేయాలి

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సివిల్ సప్లై అధికారులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వడ్లను కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్ల కొనుగోల్లు సక్రమంగా జరగాలని, ఒక బస్తాకు ఒక కిలో వడ్లను మాత్రమే కట్ చేయాలని, వడ్ల నాణ్యతను బట్టి వీలైనంతవరకు ఏ గ్రేడ్ లాగానే కొనాలని ఆదేశాలు జారీ చేశారు. లారీలు ఆగకుండా చూడాలని, మిల్లులో అన్ లోడ్ త్వరగా జరగాలని అధికారులు, రైతులు అనుసంధానంతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు. మొత్తం 142 కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, ప్రత్యేకించి 12 సన్న వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, సెంటర్ ఇంచార్జ్‌లు రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) బెన్ షాలోం, సివిల్ సప్లై అధికారులు, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మేనేజర్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్, డిఆర్డిఏ పీడీ, ఆర్టీఏ అధికారులు, నాయకులు పాల్గొన్నారు

# ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి విమాన గాలిగోపురం బంగారు తాపడం పనులు

**-జెండా ఊపి బంగారు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విఫ్, ఆలయ ఈవో**

**-భక్తులు త్వరలో దర్శించుకోనున్న స్వామివారి బంగారు గాలిగోపురం**

**-గాలిగోపురం బంగారు తాపడం పూర్తిచేసే దిశగా కృషిచేస్తున్న ఆలయ ఈవోభాస్కరరావు**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయ పునర్నిర్మాణం అనంతరం గత ప్రభుత్వం స్వామివారి విమానా గాలి గోపురం బంగారు తాపడం ఏర్పాటు చేసే ప్రయత్నంలో భాగంగా భక్తుల నుంచి నగదు రూపేనా బంగారం రూపంలో విరాళాలు సేకరించడంతో కొంతమేరకు దాతల నుండి విరాళాలు అందినప్పటికీ బంగారు తాపడానికి సరిపడినంత బంగారం సేకరణ కాకపోవడంతో బంగారు తాపడం పనులు గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. అప్పటినుంచి ఇప్పటివరకు స్వామివారి బంగారు రాజగోపురం ఎప్పుడు ప్రారంభిస్తారు అసలు బంగారు గాలిగోపురం పూర్తవుతుందా లేదా అనే సందేహం భక్తులలో లేకపోలేదు...

అయితే ఇప్పటి ఆలయ ఈవో భాస్కరరావు తమ బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజు నుంచి ఆలయ పరిధిలో మౌలిక వసతులు పట్ల దృష్టి పెట్టి భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెడుతూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తుండడంతో కొండపైన భక్తుల సౌకర్యార్థం అనేక సౌక,ర్యాలు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తూ భక్తులు సులువుగా స్వామివారిని దర్శించుకునే విధంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటూ వస్తున్నప్పటికీ భక్తుల కోరిక మేరకు ఆలయం విమాన గాలిగోపురం బంగారు తాపడం పనులు పట్ల దృష్టి పెట్టిన ఆలయ ఈవో భాస్కరరావు బంగారు తాపడం పనులను ప్రారంభించి పూర్తి చేసే విషయమై ప్రభుత్వానికి కోరడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితో ఆలయ ఈవో భాస్కరరావు కోరడంతో ఆలయ గాలి గోపురం బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని జీవో నెంబర్ 100 ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది..

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మీడియాతో మాట్లాడుతూ.. తెలిపిన వివరాల ప్రకారం ఆలయ విమాన రాజగోపురానికి బంగారు తాపడం కొరకు దాతల నుండి విరాళాలు సేకరించగా ఇప్పటివరకు విరాళాల రూపంలో 20 కోట్ల నగదు 10:30 కేజీల బంగారం వాచినట్లు తెలిపారు. 20 కోట్ల నగదు ద్వారా సుమారు 26 కలోల బంగారం కొనుగోలు చేస్తున్నట్టుగా తెలిపారు. ఆయలంలో గత నాలుగు ఐదు సంవత్సరాలుగా భక్తులు హుండీలో వేసిన మిశ్రమా బంగారం 13 కేజీల బంగారం ఉన్నట్లుగా తెలిపారు. వెండిని మార్చి బంగారం కొనుగోలు చేస్తే వచ్చే బంగారంని తపడనికి వాడుతున్నట్టుగా తెలిపారు. మొత్తం బంగారం తప్పడానికి సుమారు 60 కేజీల బంగారం వినియోగిస్తున్నట్టుగా తెలిపారు. బంగారం తాపడం పనులకు గాను నాలుగు కోట్లు ఖర్చు కానున్నట్లు తెలిపారు. బంగారం తాపడం పనులు మిషన్ల ద్వారా తయారు చేయుటకు మేషర్స్ స్మార్ట్ క్రియేషన్స్ చెన్నై కంపెనీ వారికి బాధ్యతలు అప్పజెప్పినట్టుగా తెలిపారు... వచ్చే బ్రహ్మోత్సవాల లోపు బంగారం తాపడం పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్టుగా తెలిపారు..

